E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 95 (కాంప్లిమెంటరీ కాపీ) 12-2 - 2024 పేజీలు : 14

Digital Edition



### లోక్‌సభ ఎన్నికల కోసమే కేసీఆర్..

# నీళ్ల సెంటిమెంట్!

ప్రాజెక్టులను బోర్డుకు ఇవ్వొద్దన్నదే మా విధానం
గెజిట్‌కు బీఆర్ఎస్ సర్కారే అభ్యంతరం చెప్పలేదు
బీఆర్ఎస్ పార్టీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం
కేసీఆర్ నల్లగొండ సభకు ఒకరోజు ముందే
అసెంబ్లీలో చర్చ చేపట్టాలని సర్కారు నిర్ణయం
సమగ్ర అవగాహనతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సిద్ధం
అవగాహన సదస్సు నిర్వహించిన మంత్రి ఉత్తమ్
'కృష్ణా ప్రాజెక్టుల'పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 11:

రానున్న లోక్‌సభ ఎన్నికల కోసమే మాజీ సీఎం కేసీఆర్ నీళ్ల సెంటిమెంటును తెరపైకి తెచ్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేఆర్ఎంబీకి కృష్ణా ప్రాజెక్టులను అప్పగించవద్దన్నదే ప్రభుత్వం విధానమని ఆయన స్పష్టం చేశారు. వాస్తవానికి కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు కేసీఆర్ ప్రభుత్వమే అభ్యంతరం చెప్పలేదన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని శాసనసభలో, బయటా తిప్పికొట్టాలని పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం సూచించారు. కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత వ్యవహారంపై కేసీఆర్ మంగళవారం నల్లగొండలో సభ నిర్వహించనున్న నేపథ్యంలో.. అందుకు ఒకరోజు ముందే ఈ అంశంపై పార్టీని నేరుగా ఢీ కొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ప్రాజెక్టుల అప్పగింత విషయంలో ప్రభుత్వ విధానమేంటి? ఈ వ్యవహారంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాత్ర ఏంటన్నది ప్రజలకు తెలియజెప్పాలని నిర్ణయించింది. వివరాలు 2లో



## మేడిగడ్డకు సీఎం రేవంత్‌రెడ్డి !

### ఈనెల 13న, మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి బ్యారేజీ పరిశీలన

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 13న మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు రానున్నారు. ఎమ్మెల్యేలతో కలిసి మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు వెళుతున్నట్టు సీఎం అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, అక్రమాలపై కొత్త ప్రభుత్వం దృష్టి పెట్టింది. సీఎం, ఎమ్మెల్యేల పర్యటన నేపథ్యంలో మేడిగడ్డ వద్ద భారీ భద్రత ఏర్పాట్లకు జిల్లా కలెక్టర్‌తోపాటు ఎస్పీ నుంచి పోలీసులకు ఆదేశాలందాయి. వివరాలు 2లో



## మేడారం జాతర పనులన్నీ పూర్తి

### -మేడారం జాతర పనులన్నీ పూర్తి
### 23న రాష్ట్రపతి, సీఎం, గవర్నర్ రాక
### - మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

ములుగు/తాడ్వాయి

మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసినట్టు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క తెలిపారు. ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతల ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, సందర్శకులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నదని అన్నారు.



వివరాలు 2లో

## 'గురుకుల'
# భర్తీ గందరగోళం



# అప్పుల ఊబిలో దేశం

- పెరుగుతున్న ద్రవ్యోల్బణం
- కొండలా పెరుగుతున్న రుణాలు
- రాష్ట్రాలకు మాత్రం ఆంక్షలు విధిస్తున్న కేంద్రం
- తరుగుతున్న ఉపాధి కల్పన
- సంక్షోభంలో వ్యవసాయం
- సామాన్యులకు శాపంగా ప్రభుత్వ విధానాలు

భారత్‌పై రుణభారం కొండలా పెరిగిపోతోందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) గత డిసెంబరులో ప్రకటించగానే కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాయి. ఈ అప్పుల కుప్ప కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థకు వచ్చిన ముప్పేమీ లేదంటూ ఐఎంఎఫ్ ప్రకటనను తక్కువ చేసి చూపే ప్రయత్నం చేశాయి. 2022-23లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రుణాలు స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 86.5శాతం మేర ఉన్నాయని, ఇది సంక్షోభమేమీ కాదని చెబుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశాయి వ్యవసాయోత్పత్తులకు తగిన గిట్టుబాటు ధరలు కల్పించడం, ప్రభుత్వ రంగంలో మరిన్ని ఉద్యోగాలు ఇవ్వడం, ప్రజల ఆదాయాన్ని పెంచడం, కార్పొరేట్ శక్తులపై అధిక పన్నులు వేయడం%ా%. వంటి చర్యల ద్వారా ప్రభుత్వం ఈ పరిస్థితిని మార్చే అవకాశం ఉంది. సంపన్నుల లాభాలను తగ్గించి, ఆ సొమ్మును సామాన్యుల సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చు. అప్పుడే ప్రభుత్వం పైన, ప్రజల పైన రుణభారం తగ్గుతుంది. వివరాలు 2లో

# లోక్‌సభ ఎన్నికల కోసమే కేసీఆర్.. నీళ్ల సెంటిమెంట్!

ప్రాజెక్టులను బోర్డుకు ఇవ్వొద్దన్నదే మా విధానం
గెజిట్‌కు బీఆర్ఎస్ సర్కారే అభ్యంతరం చెప్పలేదు
బీఆర్ఎస్ పార్టీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం
కేసీఆర్ నల్లగొండ సభకు ఒకరోజు ముందే
అసెంబ్లీలో చర్చ చేపట్టాలని సర్కారు నిర్ణయం
సమగ్ర అవగాహనతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సిద్ధం
అవగాహన సదస్సు నిర్వహించిన మంత్రి ఉత్తమ్
'కృష్ణా ప్రాజెక్టుల'పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 11:**

రానున్న లోక్‌సభ ఎన్నికల కోసమే మాజీ సీఎం కేసీఆర్ నీళ్ల సెంటిమెంటును తెరపైకి తెచ్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేఆర్ఎంబీకి కృష్ణా ప్రాజెక్టులను అప్పగించవద్దన్నదే ప్రభుత్వం విధానమని ఆయన స్పష్టం చేశారు. వాస్తవానికి కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు కేసీఆర్ ప్రభుత్వమే అభ్యంతరం చెప్పలేదన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని శాసనసభలో, బయటా తిప్పికొట్టాలని పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం సూచించారు. కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత వ్యవహారంపై కేసీఆర్ మంగళవారం నల్లగొండలో సభ నిర్వహించనున్న నేపథ్యంలో.. అందుకు ఒకరోజు ముందే ఈ అంశంపై పార్టీని నేరుగా ఢీ కొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ప్రాజెక్టుల అప్పగింత విషయంలో ప్రభుత్వ విధానమేంటి? ఈ వ్యవహారంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాత్ర ఏంటన్నది ప్రజలకు తెలియజెప్పాలని నిర్ణయించింది.

ఇందుకోసం సోమవారం శాసనసభలో ఈ అంశంపై చర్చ చేపట్టనుంది. దీనికి పార్టీ ఎమ్మెల్యేలను సిద్ధం చేసేందుకు ప్రజాభవన్‌లో ఆదివారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించింది. కృష్ణానది పుట్టు పూర్వోత్తరాలు, నదిపై ఉన్న ప్రాజెక్టులు, వివాదాలు, నీటి వాటాలు తదితరాలపై మంత్రి ఉత్తమ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ముఖ్యంగా కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత ప్రతిపాదన, దానిపట్ల గత బీఆర్ఎస్ ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యం, ఏపీ సీఎం జగన్‌తో కుదుర్చుకున్న అవగాహన వంటి వాటిని వివరించారు. అవగాహన సదస్సులో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. కాగా, శాసనసభలో సోమవారం చేపట్టనున్న చర్చలోనూ ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇక కేసీఆర్ సభ జరిగే రోజు(మంగళవారం) ఎమ్మెల్యేలను ప్రభుత్వం ప్రత్యేక బస్సుల్లో మేడిగడ్డ పరిశీలనకు తీసుకువెళ్లనుంది. సదస్సు ముగిసిన అనంతరం ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య మీడియాతో మాట్లాడుతూ.. కృష్ణా జలాలకు సంబంధించి శాసనసభలో సోమవారం స్పష్టత ఇస్తామన్నారు. నల్లగొండలో కేసీఆర్ సభ ప్రారంభమయ్యే లోపునే తెలంగాణ ప్రజలకు నిజాలు చెబుతామన్నారు. తెలంగాణ నీళ్లను ఏపీ సీఎం జగన్ కోసం కేసీఆర్.. ఏపీకి తరలించారని ఆరోపించారు. ఈ విషయాన్ని జగనే ఏపీ అసెంబ్లీలో చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణకు ఉమ్మడి పాలకుల కంటే కేసీఆర్ చేసిన అన్యాయమే ఎక్కువన్నారు.

# మేడిగడ్డకు సీఎం రేవంత్‌రెడ్డి !

**ఈనెల 13న, మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి బ్యారేజీ పరిశీలన**

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**భూపాలపల్లి**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 13న మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు రానున్నారు. ఎమ్మెల్యేలతో కలిసి మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు వెళుతున్నట్టు సీఎం అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, అక్రమాలపై కొత్త ప్రభుత్వం దృష్టి పెట్టింది. సీఎం, ఎమ్మెల్యేల పర్యటన నేపథ్యంలో మేడిగడ్డ వద్ద భారీ భద్రత ఏర్పాట్లకు జిల్లా కలెక్టర్‌తోపాటు ఎస్పీ నుంచి పోలీసులకు ఆదేశాలందాయి. మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద అన్ని శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లను ఆదివారం ప్రారంభించారు. రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ ఈఎన్‌సి పర్యటించి పనులను పురమాయించారు. హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంగా మేడిగడ్డకు బస్సులలో వస్తుండటంతో రహదారిని మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్ని శాఖల అధికారులతో మేడిగడ్డ వద్ద చేయాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# మేడారం జాతర పనులన్నీ పూర్తి

**-మేడారం జాతర పనులన్నీ పూర్తి**

**23న రాష్ట్రపతి, సీఎం, గవర్నర్ రాక**

**- మంత్రి డాక్టర్ దనసరి సీతక్క**

**ములుగు/తాడ్వాయి**

మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసినట్టు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ–శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క తెలిపారు. ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతల ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, సందర్శకులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నదని అన్నారు. ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తుందని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈ నెల 23న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్‌తో పాటు రాష్ట్రపతి వచ్చే అవకాశం ఉందని, సందర్శకులకు దర్శనం కోసం లెన్ల సంఖ్యను పెంచినట్టు చెప్పారు. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు సమ్మక్క, సారలమ్మ జాతర జరగనుందని చెప్పారు. జంపన్నవాగుపై స్నాన ఘట్టాలు, క్యూ లైన్లు, తాగునీరు, రోడ్లు, బస్టాండ్ పనులు పూర్తయ్యాయన్నారు. అనంతరం వెంకటాపూర్ మండల పాలంపేట గ్రామంలో రూ.90లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న వృద్ధాశ్రమ భవన నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# అప్పుల ఊబిలో దేశం

- పెరుగుతున్న ద్రవ్యోల్బణం
- కొండలా పెరుగుతున్న రుణాలు
- రాష్ట్రాలకు మాత్రం ఆంక్షలు విధిస్తున్న కేంద్రం
- తరుగుతున్న ఉపాధి కల్పన
- సంక్షోభంలో వ్యవసాయం
- సామాన్యులకు శాపంగా ప్రభుత్వ విధానాలు

భారత్‌పై రుణభారం కొండలా పెరిగిపోతోందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) గత డిసెంబరులో ప్రకటించగానే కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాయి. ఈ అప్పుల కుప్ప కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థకు వచ్చిన ముప్పేమీ లేదంటూ ఐఎంఎఫ్ ప్రకటనను తక్కువ చేసి చూపే ప్రయత్నం చేశాయి. 2022–23లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రుణాలు స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 86.5శాతం మేర ఉన్నాయని, ఇది సంక్షోభమేమీ కాదని చెబుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశాయి

వ్యవసాయోత్పత్తులకు తగిన గిట్టుబాటు ధరలు కల్పించడం, ప్రభుత్వ రంగంలో మరిన్ని ఉద్యోగాలు ఇవ్వడం, ప్రజల ఆదాయాన్ని పెంచడం, కార్పొరేట్ శక్తులపై అధిక పన్నులు వేయడం%శా%. వంటి చర్యల ద్వారా ప్రభుత్వం ఈ పరిస్థితిని మార్చే అవకాశం ఉంది. సంపన్నుల లాభాలను తగ్గించి, ఆ సొమ్మును సామాన్యుల సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చు. అప్పుడే ప్రభుత్వం పైన, ప్రజల పైన రుణభారం తగ్గుతుంది.

న్యూఢిల్లీ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి రుణాలు 2014–15లో జీడీపీలో 67శాతంగా ఉన్నాయి. అవి క్రమేపీ పెరుగుతూ ప్రస్తుత స్థాయికి చేరాయి. కోవిడ్ మహమ్మారి విజృంభించిన 2020–21లో ఈ రుణాలు గరిష్ట స్థాయికి%శా%అంటే జీడీపీలో 90%కి చేరుకున్నాయి. విడివిడిగా చూసినట్లయితే 2022–23లో జీడీపీలో కేంద్ర రుణాలు 61% ఉండగా, రాష్ట్రాల మొత్తం రుణాలు 29.5 శాతం మాత్రమే. ఈ గణాంకాలన్నీ ఆర్‌బీఐ అందించినవే. కేంద్ర రుణాలు కానీ, రాష్ట్రాల మొత్తం రుణాలు కానీ గత దశాబ్ద కాలంలో పెరుగుతూనే ఉన్నాయి. అయితే ఈ రుణాలు జీడీపీలో 100 శాతాన్ని చేరుకోలేదని, కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వాదించే వారూ ఉన్నారు. అనేక సంపన్న ఆర్థిక వ్యవస్థల రుణభారం జీడీపీలో వంద శాతాన్ని దాటేసిందని వారు గుర్తు చేస్తున్నారు. కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు.

ఆశాజనకంగా లేని ప్రైవేటు పెట్టుబడులు

అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకటుంది. దేశ ప్రజల ఆదాయాలు తక్కువగా ఉన్నాయి. ఉద్యోగాల సంఖ్య పెరగడం లేదు. మరోవైపు ద్రవ్యోల్బణం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిస్థితుల్లో రుణ స్థాయి అధికంగా ఉండడం కచ్చితంగా కలవరం కలిగించే విషయమే. మరో విషయమేమంటే మూలధనపు పెట్టుబడికి నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం అప్పులు చేస్తోంది. ఈ నిధిలో ఎక్కువ భాగం రహదారులు, బ్రిడ్జిలు వంటి మౌలిక సదుపాయాల కోసం ఖర్చవుతుంది. దీనివల్ల ప్రైవేటు రంగ పెట్టుబడులకు ప్రోత్సాహం లభిస్తుందన్న అభిప్రాయం ఉంది. అయితే అవి ఆశాజనకంగా లేవు.

రాష్ట్రాలపై పెరుగుతున్న ఆంక్షలు

ఇదిలావుండగా ఇటీవలి కాలంలో రాష్ట్రాల రుణ స్థాయిపై తాజాగా వివాదం చెలరేగింది. రాష్ట్రాలు మితిమీరి అప్పులు చేస్తున్నాయని కేంద్రం ఆరోపిస్తోంది. వాస్తవానికి రాష్ట్రాలు తీసుకునే రుణాల పరిధిపై కేంద్ర చట్టాలు ఎన్నో ఆంక్షలు విధిస్తున్నాయి. రాష్ట్రాల మొత్తం రుణాలు పెరుగుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వ రుణంలో అవి ఇప్పటికీ సగమే ఉన్నాయి. కానీ రాష్ట్రాల అప్పులు ఎందుకు పెరుగుతున్నాయన్న విషయాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది. గత దశాబ్ద కాలంలో కేంద్రం రాష్ట్రాలకు రావాల్సిన నిధులను నిలిపివేస్తున్న సందర్భాలు అనేకం. ఉదాహరణకు జీఎస్టీనే తీసుకుందాం. రాష్ట్రాలకు ఇవ్వాల్సిన జీఎస్టీ పరిహారం సంవత్సరాల తరబడి ఆలస్యమవుతోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నిధుల విడుదలలో తరచుగా జాప్యం జరుగుతోంది. జీఎస్టీకారణంగా పన్నులపై రాష్ట్రాలకు ఉన్న హక్కులన్నీ హరించుకుపోయాయి. కేంద్రం విదిల్చే నిధుల పైనే అవి ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆర్థిక సంఘం నిధులను కూడా పూర్తిగా ఇవ్వడం లేదని కొన్ని రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి. దీంతో రాష్ట్రాలు అప్పులు తీసుకోక తప్పడం లేదు. దీనంతటికీ కారణం కేంద్ర ప్రభుత్వ ఏకీకృత, ఆంక్షలతో కూడిన వైఖరే. ఇది నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ముఖ్య లక్షణం.

వ్యవసాయ సంక్షోభంతో%శా

%వ్యవసాయ సంక్షోభం కారణంగా రైతులు, వ్యవసాయ కార్మికుల రుణభారం పెరుగుతోంది. పెట్టుబడి వ్యయం అధికంగా ఉండడం, స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధరలు కల్పించేందుకు ప్రభుత్వం నిరాకరించడం, ప్రభుత్వ సేకరణ తగ్గిపోవడం వంటి కారణాలతో రైతన్నలు మనుగడ కోసం మళ్లీ మళ్లీ అప్పులు చేయాల్సి వస్తోంది. రైతుల్లో మూడింట రెండో వంతు ఉన్న చిన్న, మధ్యతరహా రైతుల పరిస్థితి దుర్భరంగా ఉంటోంది.

వ్యక్తిగత రుణాలు కూడా%శా

%ప్రజల ఆదాయాలు తక్కువగా ఉండడంతో కొనుగోలు శక్తి తగ్గుతోంది. ప్రజలు వినియోగ వస్తువుల కొనుగోలుపై ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. ఇందుకోసం వ్యక్తిగత రుణాలపై ఆధారపడుతు న్నారు. నగదు రహిత లావాదేవీలను ప్రభుత్వం ప్రోత్సహించడం, విద్యపై ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి రావడం వల్ల వ్యక్తిగత రుణాలు తీసుకో వడం అధికమైంది. 2014 మార్చిలో షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు రూ.10.1 లక్షల కోట్లు ఉంటే 2023 మార్చి నాటికి అవి ఏకంగా రూ.41.8 లక్షల కోట్లకు పెరిగాయని ఆర్‌బీఐ తెలిపింది. వినియోగ వ్యయం కోసం, నాణ్యమైన వస్తువులు, ఆటోమొబైల్స్, ఇళ్లు, భూముల కొనుగోలు కోసం, విద్యా రుణాల కోసం అధిక వడ్డీ రేటుతో వ్యక్తిగత రుణాలు తీసు కుంటున్నారు.

సామాన్యుల నడ్డి విరుస్తూ%శా

%ప్రభుత్వాలు తాము తీసుకునే రుణాలను వడ్డీతో సహా తీర్చేస్తాయి. వివిధ రూపాల్లో పన్నుల ద్వారా పోగు చేసిన సొమ్మును ఇందుకోసం వినియోగిస్తాయి. ఈ పన్నుల్లో ఎక్కువ భాగం భరించేది సామాన్య ప్రజలే. మోడీ ప్రభుత్వం సంపన్న కార్పొరేట్ రంగాలకు పెద్ద ఎత్తున పన్ను రాయితీలు కల్పిస్తోంది. కార్పొరేట్ పన్నుల్లో నేరుగా కోత పెడుతోంది. మరోవైపు పెట్రోలియం ఉత్పత్తుల ధరలను కృత్రిమంగా పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తోంది. ప్రభుత్వ రుణాలు తీర్చడానికి ప్రజలపై అధిక పన్నుల భారం మోపుతోంది. దీంతో వ్యక్తిగత లేదా కుటుంబ అప్పులు పెరిగిపోతున్నాయి. ప్రజల రోజువారీ జీవితాలు గడవడమే దుర్భరంగా మారింది.

## ఆర్థిక విధానాలే కారణం

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల కారణంగా దేశ ప్రజలపై మోయలేని రుణభారం పడుతోంది. 2018వ సంవత్సరపు ఎన్ఎస్ఎస్ఓ నివేదిక ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబంపై సగటున రూ.60,000 రుణభారం పడుతోంది. అదే పట్టణ ప్రాంతంలో అయితే ఈ భారం రూ.1.2 లక్షలుగా ఉంది. అయితే ఇది సగటు భారం మాత్రమే అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అప్పులతో అల్లాడుతున్న కుటుంబాలను మాత్రమే కాకుండా జనాభా మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని అంచనా వేశారు. 2012లో ఈ రుణభారం గ్రామీణ కుటుంబంపై రూ.32,522గా, పట్టణాల్లో నివసిస్తున్న కుటుంబంపై రూ.84,625గా ఉంది. ఆదాయాలు తక్కువగా ఉండడం, సరైన ఉపాధి లభించకపోవడం, నిరుద్యోగం, భద్రత లేని ఉద్యోగాలు వంటి కారణాలతో కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి

# 'గురుకుల' భర్తీ గందరగోళం

**జేఎల్, డీఎల్ నింపకుండానే పీజీటీ నియామకం**

**మళ్లీ బ్యాక్‌లాగ్స్ ఏర్పడే అవకాశం**

**ఆదరాబాదరాగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్**

**వ్యవధి ఇవ్వకుండా వెరిఫికేషన్‌కు పిలుపు**

**ట్రిబ్ ప్రణాళిక లేమితో అభ్యర్థుల ఇక్కట్లు**

**సర్టిఫికెట్ల అటెస్టేషన్ కోసం హైదరాబాద్ రోడ్లపై అభ్యర్థుల పరుగులు**

**హైదరాబాద్, ఫిబ్రవరి11:**

ప్రభుత్వ గురుకులాల్లోని ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియ అగమాగం గందరగోళంగా మారింది. జేఎల్, డీఎల్ నియామక ప్రక్రియ పూర్తయిన తర్వాతే పీజీటీ, టీజీటీ తదితర పోస్టులను భర్తీచేస్తామని ప్రకటించిన తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు(ట్రిబ్) ఇప్పుడు అందుకు విరుద్ధంగా హడావుడిగా పీజీటీల భర్తీకి సంబంధించిన ప్రక్రియ ప్రారంభించింది. ఏమాత్రం ప్రణాళిక లేకుండా ఒక్క రోజు ముందుగానే మెరిట్ జాబితా ప్రకటించి 1:2 నిష్పత్తిలో అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మొదలుపెట్టింది.

%జేఎల్, డీఎల్ వదిలి నేరుగా పీజీటీ..!

రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాల్లో కలిపి మొత్తంగా 9 క్యాటగిరీల్లో పీజీటీ 1,276, టీజీటీ 4,020, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్, ఫిజికల్ డైరెక్టర్ 2,876, టీజీటీ స్కూల్ లైబ్రేరియన్ 434, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ 275, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ 226, మ్యూజిక్ టీచర్ 124 పోస్టులు కలిపి మొత్తం 9,231 పోస్టుల భర్తీకి గత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత ఆగస్టులో నిర్వహించిన రాత పరీక్షకు అన్ని పోస్టులకు కలిపి 6,52,413 మంది దరఖాస్తు చేసుకోగా 4,93,727 మంది పరీక్షకు హాజరయ్యారు.

జోనల్‌స్థాయి పోస్టులైన టీజీటీ, స్కూల్‌పీడీ, లైబ్రేరియన్, ఆర్ట్‌అండ్‌క్రాఫ్ట్, మల్టీజోనల్ పోస్టులైన గురుకుల డీఎల్, జేఎల్, పీజీటీ అభ్యర్థుల నుంచి ఆప్షన్లను ట్రిబ్ స్వీకరించింది. వాటి ఆధారంగా ఆయా పోస్టుల వారీగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితాలను కూడా సిద్ధం చేసింది. అదే సమయంలో ఎన్నికల కోడ్ అడ్డురావడం, కోర్టు కేసుల నేపథ్యంలో నియామక ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ప్రస్తుతం మళ్లీ నియామక ప్రక్రియ ప్రారంభమైంది. తొలుత డిగ్రీ లెక్చరర్, ఆపై జేఎల్, పీజీటీ, టీజీటీకి సంబంధించిన పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది.

గురుకుల పోస్టులకు సంబంధించి అభ్యర్థులు తమ అర్హతలను బట్టి రెండుకంటే ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. పైస్థాయి నుంచి పోస్టులను భర్తీ చేయడం వల్ల మళ్లీ ఖాళీలు ఏర్పడే అవకాశం ఉండబోదని పలుమార్లు వెల్లడించింది. ఆ దిశగానే పోస్టుల భర్తీ ప్రక్రియకు సన్నాహాలు చేసింది. అందులో భాగంగా తొలుత గురుకుల డీఎల్ పోస్టులకు సంబంధించి అభ్యర్థుల మెరిట్ జాబితాను విడుదల చేసి, 1:2నిష్పత్తిలో అభ్యర్థులను డెమోకు పిలవాలని నిర్ణయించి ఏర్పాట్లు కూడా చేసుకున్నది. ఇప్పుడేమో అందుకు విరుద్ధంగా నేరుగా పీజీటీ, ఫిజికల్ డైరెక్టర్ అభ్యర్థుల ఎంపికకు ఉపక్రమించింది. అందుకు సంబంధించి అభ్యర్థుల మెరిట్ జాబితాను విడుదల చేసి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టింది.

%ఒకే రోజు అన్ని సబ్జెక్టులకు..

పీజీటీకి సంబంధించి ట్రిబ్ ఎలాంటి ప్రణాళిక లేకుండా ఒక్కరోజునే దాదాపు అన్ని సబ్జెక్టుల అభ్యర్థులను సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు పిలిచారు. మొత్తంగా 1276 పోస్టులకు గాను 1:2 పద్ధతిలో 2500మందికిపైగా అభ్యర్థులను ధ్రువపత్రాల పరిశీలనకు పిలిచారు. బంజారాహిల్స్‌లోని కుమ్రంభీం ఆదివాసీభవన్‌లో తెలుగు, ఇంగ్లిష్, ఫిజికల్‌సైన్స్, పక్కనే ఉన్న బంజారాభవన్‌లో మ్యాథమెటిక్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్‌సైన్స్ సబ్జెక్టుల అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టారు.




అభ్యర్థులు తొలుత క్యాస్ట్ వెరిఫికేషన్ నిర్వహించుకుని, బయోమెట్రిక్ తీసుకుని, ఆ తరువాత సర్టిఫికెట్ వెరిఫికేషన్, రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని, తిరిగి సర్టిఫికేషన్, బయోమెట్రిక్, క్యాంప్ కన్వీనర్ సంతకాలు చేయించుకుని, అక్నాలెడ్జ్‌మెంట్ తీసుకోవాలని వెల్లడించింది. కానీ ఎక్కడా క్రమపద్ధతి అన్నదే లేకుండా ఇష్టారాజ్యంగా నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం వరకు ఆ ప్రక్రియను ప్రారంభించలేదు. ఆ తరువాత ప్రారంభించినా అర్ధరాత్రి వరకు కొనసాగుతూనే ఉంది. చంటిపిల్లలతో వచ్చిన మహిళా అభ్యర్థులు ఇబ్బందులకు గురయ్యారు. రోజుకు ఒకటి రెండు సబ్జెక్టులకు సంబంధించి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేపట్టకుండా ఒకేరోజున అన్ని సబ్జెక్టులకు నిర్వహించడంపై అభ్యర్థులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

## ప్రచారకాంక్ష కోసమేనా!

ప్రభుత్వ ఒత్తిడి మేరకు ట్రిబ్ ఆగమేఘాల మీద సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టినట్టు తెలుస్తున్నది. 14న పోలీసులు ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్ చేతుల మీదుగా నియామకపత్రాలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పనిలోపనిగా ఇప్పటికే గురుకుల ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులకు ఎంపికైన వారికి కూడా నియామక పత్రాలు అందివ్వాలని నిర్ణయించినట్టు సమాచారం.

ఈ మేరకు సాధారణ పరిపాలనశాఖ నుంచి ట్రిబ్, టీఎస్ఎల్‌పీఆర్‌బీకి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ఒత్తిడి మేరకు ట్రిబ్ వెంటనే నియామక ప్రక్రియ చేపట్టినట్టు తెలుస్తున్నది. డీఎల్, జేఎల్ పోస్టులను భర్తీ చేయాలంటే ముందుగా ఆయా అభ్యర్థుల నుంచి డెమోలను స్వీకరించాల్సి ఉంది. దానికి సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉండడంతో నేరుగా పీజీటీ పోస్టుల భర్తీకి ట్రిబ్ ఉపక్రమించింది. ప్రచారం కోసమే ప్రభుత్వం ఇలా ట్రిబ్‌ను పరుగులు పెట్టిస్తున్నదని అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మళ్లీ ఖాళీలు తప్పవా..!

ప్రస్తుతం పీజీటీ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు, రేపు జేఎల్, డీఎల్‌కు ఎంపికయ్యే అవకాశాలున్నాయి. అలాంటి సందర్భంలో పీజీటీ వదులుకుని చాలామంది అభ్యర్థులు జేఎల్, డీఎల్‌వైపు మొగ్గుచూపుతారు. అదే జరిగితే మళ్లీ పీజీటీ పోస్టులు భారీగా ఖాళీ అయ్యే అవకాశముంది. ముందుగా జేఎల్, డీఎల్ నియామకం చేపడితే, ఆ తరువాత పీజీటీ పోస్టులకు సంబంధించి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు రావాల్సిన అవసరం ఉండబోదని, కానీ ఇప్పుడు మళ్లీ జేఎల్, డీఎల్ పోస్టులకు కూడా రావాల్సి ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఒక్కరోజు ముందు మెసేజ్‌లు

సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం హాజరుకావాలంటూ అధికారులు ఒక్క రోజు ముందు అభ్యర్థులకు సందేశాలు పంపడం గందరగోళానికి కారణమైంది. గురుకుల జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్ పోస్టులకు 9,10 తేదీల్లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను చేపట్టగా, వారికి 7న సాయంత్రం సందేశాలు పంపారు. తాజాగా పీజీటీ పోస్టులకు సంబంధించి 9వ తేదీ సాయంత్రం సందేశాలను పంపి 11వ తేదీ ఉదయమే సర్టిఫికెట్ వెరిఫికేషన్ హాజరుకావాలని ఆదేశించారు.

**ఒక్కరోజు కూడా పూర్తిగా సమయమివ్వకుండానే ఆగమేఘాల మీద ధ్రువపత్రాల పరిశీలన చేపట్టడంపై అభ్యర్థులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్హతలు, కులం, నాన్ క్రీమిలేయర్ తదితర సర్టిఫికెట్లతోపాటు, అటెస్టేషన్ ఫారమ్‌ను రెండు సెట్ల జిరాక్స్ తీసుకుని రావాలని కోరింది. చాలామంది అభ్యర్థులు సరైన అవగాహన లేక విద్యార్హతల సర్టిఫికెట్లతోనే వచ్చారు. ఇక్కడికి వచ్చాక అటెస్టేషన్ ఫారమ్‌పై గెజిటెడ్ ఆఫీసర్ సంతకం ఉండాలని అధికారులు చెప్పడంతో అభ్యర్థుల పడిన అవస్థలు అన్నీఇన్నీ కావు. అటెస్టేషన్ కోసం ఆదివారం హైదరాబాద్ రోడ్లపై అనేకమంది అభ్యర్థులు పరుగులు తీశారు.**

# ప్రపంచబ్యాంకు కనుసన్నల్లో బడ్జెట్ల రూపకల్పన

**–అఖిల భారత విద్యా హక్కు వేదిక అధ్యక్షులు ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్.**

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

బ్రాహ్మణీయ లక్షణాలను పుణికి పుచ్చుకున్న మన విద్యారంగాన్ని ఇప్పటి పాలకులు కూడా కొనసాగిస్తూ ప్రపంచబ్యాంకు కనుసన్నల్లో బడ్జెట్లు రూపొందిస్తున్నార ని మహాసభల ముఖ్య అతిథి ,అఖిల భారత విద్యా హక్కు వేదిక అధ్యక్షులు ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ అన్నారు.ఖమ్మం నయాబజార్ ఉన్నత పాఠశాలలో జరిగిన టి పి టి ఎఫ్ ద్వితీయ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఉపాధ్యాయునికి ప్రత్యమ్నాయం లేదని తరగతి గది అభ్యసనల్లో ఉపాధ్యాయుడే అంతిమ విధాన నిర్ణయకర్త అని ఆయన పిలుపునిచ్చారు. మౌలిక సదుపాయాలు వుండ వచ్చును కానీ వాటిని సాకుగా చూపో ఉపాధ్యాయుల సంకల్పబలం మాత్రమే విద్యలో అభివృద్ధి సాధించగవమని ఆయన అన్నారు. నియంతృ త్వానికి వ్యతిరేకంగా పోరాడిన నేల పై అన్ని వర్గాల పేద లకు సమాన విద్య అందించటంలో నిరంతరం పోరాటంలో మనం ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.యువతలో అభ్యుదయ, శాస్త్రీయ ఆలోచనా విధానాలను పెంపొందించాలని ఆయన సూచించారు.రేపటి తరాలకు నూతన ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా మన బోధనలను అప్ డేట్ చేసుకోవాలన్నారు. ఎంతటి ఆధునిక సాంకేతిక విజ్ఞానమైనా ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయం కాదని ఆయన అన్నారు. విజ్ఞాన శాస్త్రం పై విద్యార్థులకు అభ్యసనాసక్తి పెంపొందించాలనీ ఈ దిశగా మన పాఠశాలలను ముందుకు నడిపించాలని కోరారు.పాఠశాలలను ప్రయోగశాలలుగా మారుస్తూ కాలం చెల్లిన విద్యా విధానాలను కొనసాగించటం నష్టదాయకమని అన్నారు. పి.ఎం.శ్రీ పథకం కింద కేవలం 1500 పాఠశాలలను ఎంపిక చేసిరైజింగ్ ఇండియ పేరిట పక్కదారి పట్టించారన్నారు. కుల మతాంతరాలు లేని ,జండర్ సమానత్వం బోధించే విద్యకోసం కృషి చేయాలన్నారు. పేద వర్గాల పిల్లలందరికీ సమాన విద్య అందేలా చూడాలన్నారు.ప్రతి పిల్లవాడికి తల్లి తొలి గురువు కావటం అవసరమని ,పిల్లవాడిలో చదవటం ఒక అలవాటుగా పెంపొందించేందుకు అవకాశమున్న మేరకు గ్రంధాలయాల ఏర్పాటు చేయాలని అన్నారు. ఇందుకోసం జరిగే అన్ని రకాల విద్యా వంతుల ఉపాధ్యాయుల పోరాటాలకు అఖిల భారత విద్యా హక్కు వేదిక వెన్నుదన్నుగా వుంటుందని అన్నారు.అంతరాలు లేని విద్య అందరికీ విద్య అనే నినాదంతోనూతన సమాజంకోసం తెలంగాణ ప్రోగ్రేసివ్ టీచర్స్ ఫెడరేషన్ నిరంతర పోరాటాల పథాన నడుస్తుందని టి.పి.టి.ఎఫ్.రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్ అన్నారు.

మొత్తం రాష్ట్ర బడ్జెట్ రూ.2,75,891 కోట్ల బడ్జెట్ లో విద్య కు.. రూ.21,389 కోట్లు కేటాయించారు.అది కేవలం బడ్జెట్ లో 7.75% . గత సంవత్సరం కేటాయింపుల కన్నా కొంత మెరుగైనా, నామ మాత్రంగానే కేటాయించారు.2022-23 లో విద్య కు కేటాయింపులు రూ.16,043 కోట్లు అయితే మొత్తం బడ్జెట్ రూ.2,45,257 కోట్లు (6.5% శాతం) కాగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 15% గా హామీ ఇచ్చారు. కానీ అందులో సగం మాత్రమే కేటాయించారు.26వేల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల ప్రస్తావన లేకుండా రాబోయే ఇంటర్నేషనల్ స్కూళ్లకు రూ.500 కోట్లు కేటాయించడం శోచనీయమన్నారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం రూ.3000 కోట్లు కోరగా కేవలం రూ. 500 కోట్లు కేటాయించడంతో ఈ ప్రభుత్వం కూడా గత సర్కార్ కన్న మెరుగుగా ఆచరణ లేదు. ఆర్థిక అవరోధాలు అధిగమించి రాబోయే కాలంలో ఇచ్చిన హామీల మేరకు విద్యారంగం కో సం కనీసం 15% కేటాయిస్తారని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గా ఆశిస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలుగా మారిన 317 జి.ఓ. కామన్ సర్వీస్ రూల్స్ ,టెంపరరౌ ,కాంటాక్ట్ తదితర వెట్టిచాకిరీ విధానా లను రద్దు చేసి ఉపాధ్యాయ ఖాళీల నియమాకాలకు నోటిఫికేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. వేర్వేరు మేనేజ్ మెంట్ల లో ,కులాల వారిగా వేర్వేరు పాలనా విధా నాలతో నడుస్తున్న గురుకులాల్లో విద్యా విలువలను కాపాడాలని ఆయన కోరారు. విద్యను ప్రాధాన్యతా రంగంగా




గుర్తించాలని, ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు, సామాజిక సమస్యలపై రాజీ లేని పోరాటాలకు,భావస్వారూప్యం వున్న ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఉమ్మడి వేదికలపై నుండి ఉపాధ్యాయులను చైతన్యపరచేందుకు టి.పి.టి. ఎఫ్.కృషిచేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రసాధనా పోరాటం , ఆర్.టి.సి.సమ్మె ,కోవిడ్ నిరోధానికి ప్రజలను చైతన్యపరిచే క్రమంలో టి.పి.టి.ఎఫ్.ఉపాధ్యాయులు చైతన్యశీల పోరాటాలలో పాల్గొన్నారని అశోక్ కుమార్ తెలిపారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగం ద్వారా పేదలకు అందే సమాన విద్య ను దూరం చేసే విధంగా ముందు కొచ్చిన నూతన విద్యా విధానం 2020 కి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

రాజ్యాంగ విలువలను కాలరాసేందుకు ముందుకొచ్చిన నూతన విద్యా ముసాయిదా 2020 ని వ్యతిరేకించాలని ఏ.పి.టి.ఎఫ్.పూర్వ అధ్యక్షులు కె. వేణుగోపాల్ కోరారు. నిర్ధుష్టమైన వ్యవస్థను ప్రతిపాదించని ఎన్ ఓ.పి. 2020 కొఠారీ కమీషన్ సిఫార్సులను ఖాతరు చేయకుండా ప్రత్యమ్నాయ బ్రాహ్మణీయ సాంప్రదాయ విధానాలను ప్రతిపాదించిందని అన్నారు.గత ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలను ముందుకు తీసుకు వెళ్ళాలని ఫెడరేషన్ పూర్వ అధ్యక్షులు రాములు సూచించారు.ఈ మహాసభల్లో టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి మనోహర్ రాజు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్,హరీశ్‌రావు పనికిరాని లీడర్లు

**– మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న**



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలిసారిగా ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిందని మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న అన్నారు. ఆదివారం ఆమె ఒక ప్రకటనలో వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసిన ప్రభుత్వ బకాయిలే కనబడుతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలకు సర్కార్ రూ.1,200 కోట్లు బకాయి పడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంతో బడ్జెట్‌లో 13 శాతం మేర రూ.13 వేల కోట్లు అప్పులకే పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆ లోటును భర్తీ చేసుకుంటూనే రూ.28 వేల కోట్లను ఎస్ఎల్‌బీసీ టెన్నెల్ ప్రాజెక్టు పనులు, ఏఎంఆర్‌బీ కెనాల్ లైనింగ్ వర్క్,డిండి ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు వినియోగించనున్నట్లు ఆమె తెలిపారు. తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తిగా పేదల బడ్జెట్ అని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో బడ్జెట్‌లో సమ ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు రూ.500 కోట్లు కేటాయించామని అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వాస్తవికత ఉందని ఆమె తెలిపారు. అదే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఓఆర్ఆర్ లీజును రూ.7,330 కోట్లకు దారాధత్తం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అదే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్ పట్టారని తెలిపారు. పనికిరాని బీఆర్ఎస్ లీడర్లు కేటీఆర్, హరీష్ రావు తమ బడ్జెట్ మీద కామెంట్ చేస్తే.. వారిని ప్రజలే అసహ్యించుకుంటారని మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న ఫైర్ అయ్యారు.ల

## నేడు ప్రజలకు వాస్తవాలు చెబుతాం

**– ఐఎన్టియూసి రాష్ట్ర తాజా మాజీ అధ్యక్షుడు ఎ.సాయిబాబా**



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడిందని ఐఎన్టియూసి రాష్ట్ర తాజా మాజీ అధ్యక్షుడు ఎ.సాయిబాబా కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సాగునీటి రంగంలో వాస్తవాలను తెలిపేందుకు అసెంబ్లీ వేదికగా ప్రాజెక్టులపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వబోతున్నట్లు ఐఎన్టియూసి రాష్ట్ర తాజా మాజీ అధ్యక్షుడు ఎ.సాయిబాబా తెలిపారు. అవినీతి, అక్రమాలకు పాల్పడింది. కాబట్టే కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శనకు రావడానికి బీఆర్ఎస్ నేతలు జంకుతున్నారని ఎద్దేవా అయన చేశారు. కేసీఆర్ వల్లే కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని అన్నారు. సందర్శన అనంతరం వాస్తవాలను నేడు అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ప్రజలకు వివరంగా కాంగ్రెస్ ప్రభుత్వం వివరిస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. నల్లగొండలో బీఆర్ఎస్ నిర్వహించబోయే సభ ద్వారా ఒరిగేదేమీ లేదని ఆయన అన్నారు. కేసీఆర్ మాయమాటలు నమ్మే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరని తెలిపారు. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పారని గుర్తుచేశారు. కాగా, ఈ నెల 13వ తేదీన ఎమ్మెల్యేలను కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శాసనసభలో ఉన్న 119 మంది ఎమ్మెల్యేలతో పాటు శాసనమండలిలో ఉన్న 40 మంది సభ్యులు ప్రాజెక్టు సందర్శనకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ఆహ్వానించారు. 13 ఉదయం 10 గంటలకు శాసనసభ నుంచి ప్రాజెక్టుకు వెళ్లేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి అందరికీ తెలియాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను కూడా ఈ సందర్శనకు రావాలని సీఎం ప్రత్యేకంగా ఆహ్వానించారని ఐఎన్టియూసి రాష్ట్ర తాజా మాజీ అధ్యక్షుడు ఎ.సాయిబాబా అన్నారు.

## ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న తెలంగాణ పద్మశాలి సంఘం



ప్రజా గొంతుక ఫిబ్రవరి 11 దేవరకొండ జిల్లా నల్గొండ

ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తున్నతెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి శ్రీ కమర్థపుమురళి మరియు ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్ర రావు మరియు జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి కలవడం జరిగింది. తిరందాసు వేణుగోపాలరావు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి

## మహాలక్ష్మి పథకం దరఖాస్తు రసీదును అందుబాటులో ఉంచుకోవాలి మున్సిపల్ కమిషనర్ కందిమల్ల వీరారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్ హాలియా మున్సిపాలిటీ



మహాలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసిన దరఖాస్తు దారులు అట్టి రసీదు ను అందుబాటులో ఉంచుకోవాలని హాలియా మున్సిపల్ కమిషనర్ కందిమల్ల వీరారెడ్డి తెలిపారు అలాగే మున్సిపల్ సిబ్బంది ద్వారా సమాచార ధృవీకరణ కార్యక్రమం జరుగుతున్నది కనుక దరఖాస్తు దారులు ప్రజాపాలన లో దరఖాస్తు రసీదు ఆహార భద్రతా కార్డు రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు మున్సిపల్ సిబ్బంది దరఖాస్తుదారుల వద్దకు వచ్చినప్పుడు రసీదును సూచించాలని తెలిపారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న ఎస్సై



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

జోగులాంబ గద్వాల జిల్లా. మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రమైన మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (తిమ్మప్ప స్వామి) దేవాలయాన్ని మల్దకల్ ఎస్సై సురేష్ గౌడ్ సందర్శించారు. మల్దకల్ మండల ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న సురేష్ గౌడ్ ఆదివారం శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయానికి వెళ్ళి ఆలయంలో శ్రీ తిమ్మప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు అర్చనలు నిర్వహించి స్వామి వారి చరిత్ర తెలియజేశారు , అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఎమ్మెల్యే. కుంభం. అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన ఎంపీటీసీ పలుసం రమేష్



యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 11 వలిగొండ ప్రజా గొంతుక.ప్రతినిధి

భువనగిరి శాసనసభ్యులు కుంభంఅనిల్ కుమార్ రెడ్డి. ఆదివారం పలు కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా. స్థానిక ఎంపీటీసీ. పలుసం. రమేష్ ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.

## దళితులకుబడ్జెట్లోనిధులుకేటాయిస్తున్న ఖర్చులుచేయడంలేదు

ప్రజా గొంతుక ఫిబ్రవరి 11 దేవరకొండ జిల్లా నల్గొండ

ఎస్సీ ఎస్టీల అభివృద్ధి సంక్షేమం కోసం బడ్జెట్లో కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలి- సంక్షేమ హాస్టల్స్, గురుకుల విద్యార్థుల మెనూ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రస్తావన లేదులి-రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్ ల్యాండ్స్, అసైన్డ్ భూముల పట్టాదారుల కు పర్మినెంట్ పట్టా లు ఇచ్చేందుకు అధికారికంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి- రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయంలో అనేక సంవత్సరాలుగా ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు, పద్ధతిలో విధులను నిర్వహిస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న దళిత రత్న బుర్రి వెంకన్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర శాఖబడ్జెట్లో రైతులకు నిధులు కేటాయిస్తున్న ఖర్చు చేయడం లేదని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్ ప్లాన్ అమలు కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిదళిత రత్న బుర్రి వెంకన్న పత్రికా ప్రకటనలో అన్నారు,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో 2,75,891 కోట్ల బడ్జెట్లో దళితులకు 21,874 కోట్ల కేటాయించిందని, గత బడ్జెట్ కంటే తక్కువ అని అన్నారు.గత బడ్జెట్లో దళిత బంధు కోసం 17,700 కోట్లు,

ఎస్సీ ప్రత్యేక నిధి 36,750 కేటాయించింది కానీ ఖర్చులు మాత్రం చెయ్యలేదు,

పేరుకే దళితుల సంక్షేమం, అభివృద్ధి, నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటనలు తప్ప ప్రభుత్వాలు చిత్తశుద్ధి లో లేదన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సంక్షేమ హాస్టల్స్ గురుకులాల విద్యార్థుల మెనూ కాస్మోటిక్ చార్జీల పెంపు గతంలో ప్రకటించిన నేటికీ అమలుకు నోచుకోలేదని అన్నారు, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు, పూర్తి సబ్సిడీలను అమలు చేయాలని, దళితుల కోసం కేటాయించిన నిధులను దళితుల అభివృద్ధి క్షేమం కోసమే ఖర్చులు చేయాలని నిధులు దారి మళ్లించకుండా చర్యలు తీసుకోవాలని, మరియు రాష్ట్రంలో అసైన్డ్ ల్యాండ్స్ అసైన్డ్ పట్టాదారుల రైతులకు, మరియు చాలా సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో కాస్తులో ఉన్నటువంటి రైతులకు పర్మినెంట్ పట్టాలు ఇచ్చేందుకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటించాలి అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయంలో ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతుల ద్వారా అనేక సంవత్సరాలుగా పనిచేస్తూ పర్మినెంట్ కోసం ఎదురుచూస్తున్న అన్ని శాఖల ఉద్యోగులకు ఉద్యోగాలు



పర్మినెంట్ చేసి వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

## మీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులవితరణతో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 117 వ వారం కార్యక్రమంలో భాగంగా , చర్ల పూర్వ విద్యార్థులైన 1976-77 మరియు 1977-78 %టూజ% బ్యాచ్ వారు పంపిన 5,000 రూపాయల ఇతరులతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 250 మందికి అన్న సంతర్పణ చేయడం జరిగింది. ఇటువంటి వారాంతపు అన్నదానాలు చేయడంతో పాటూ, పేదలకు ఉపయోగపడేలా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న మీకోసం మేమున్నాం టీం ను పూర్వ విద్యార్థుల సమ్మేళనం వారు ఎంతగానో మెచ్చుకున్నారు.. భవిష్యత్తులో తమ వంతుగా మరిన్ని కార్యక్రమాలకు చేదోడుగా ఉంటామని హామీ ఇచ్చారు.





# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో పర్యాటకులకు సఫారీ.. నీటి ఎద్దడి నివారణకు చర్యలు






**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

అడవుల్లో జింకలు, నెమళ్లు, దుప్పి, నీలుగాయి, కుందేళ్లు, చుక్కల దుప్పి, మనుబోతు, నక్కలు, తదితర వన్య ప్రాణులు మనుగడ సాగిస్తున్నాయి.వేసవిలో వన్యప్రాణుల దాహం తీర్చేందుకు అటవీశాఖ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. నాగార్జునసాగర్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఉన్న అడవులు, జంతువులు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ఈసారి పకడ్బందీ చర్యలు చేపట్టింది. నీటి ఎద్దడి కారణంగా ఏ ఒక్క జంతువూ మరణించకుండా.. తాగునీటి ఏర్పాట్లు చేశారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ అటవీశాఖ అధికారులు. వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వాటికి నిత్యం నీటిని అందుబాటులో ఉంచి దాహం తీరుస్తున్నారు.రేంజ్‌ల పరిధిలో 14 వేల హెక్టార్లలో అటవీ విస్తరించి ఉంది. దీంతో అడవుల్లో ఉన్న వన్యప్రాణులు వేసవిలో నీటికోసం బయటకు వచ్చి ప్రమాదాల బారినపడకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. సాసర్ పిట్ (నీటితొట్టి)లలో నీటిని అందుబాటులో ఉంచుతున్నారు. బోర్ల ద్వారా మూడు నాలుగురోజులకోసారి వీటిల్లో నీటిని నింపుతుండగా, వానాకాలం ప్రారంభం వరకు అధికారులు ఈ ప్రక్రియను కొనసాగించనున్నారు. విద్యుత్ సరఫరా అందుబాటులో లేకపోవడంతో అక్కడ మూడు సోలార్ పవర్ ద్వారా బోర్లను నడిపిస్తున్నారు.

కదలికలు పసిగట్టేందుకు కెమెరా ట్రాప్స్ సాసర్ పిట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వన్యప్రాణుల కదలికలు, కొత్త జంతువులను గుర్తించడంతో పాటు అవసరాన్ని బట్టి తొట్లలో నీటిని నింపుతున్నారు. ప్రత్యేక వాటర్ ట్యాంకర్లతోని నీటితో కుంటలను నింపుతున్నారు. ముఖ్యంగా ఎండాకాలం ఫిబ్రవరి మార్చి, ఏప్రిల్, మే నెలల్లో మూగజీవాలకు తాగునీటి సమస్య తలెత్తుతుంది. దీంతో అటవీశాఖ అధికారులు వన్యప్రాణులను సంరక్షించడానికి పకడ్బందీగా చర్యలు చేపడుతున్నారు. అమ్రాబాద్,దోమలపేట రేంజ్‌లో వేసవికాలంలో వన్యప్రాణులు అడవిని దాటి బయటికి రాకుండా చెక్‌డ్యాములు, సాసర్ పిట్‌లు, చిన్న నీటి కుంటలు, పెద్ద నీటి కుంటలు, నిర్మించారు.

**నాగార్జునసాగర్ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్**

అటవీ జంతువులు సంచరించే స్థలాలు, నివసించే ప్రాంతాల్లో నీటి నిల్వ గుంతలను నిర్మిస్తున్నారు. సీసీ కెమెరాల్లో..నీటి వసతులు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో జంతువులు దాహం తీర్చుకుంటున్న చిత్రాలను అధికారులు సీసీ కెమెరాల ద్వారా చిత్రీకరించి పరిశీలిస్తున్నారు.

ఫిబ్రవరి మొదటి వారం నుంచే సాసర్ పిట్లలో ట్యాంకర్ల ద్వారా నీరు నింపుతున్నారు. నీటి వసతి ఏర్పాటుచేసిన ప్రదేశాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో కెమెరా ట్రాప్‌లు అమర్చారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో నెల్లికల్ బీట్‌లో 250 ఎకరాల్లో రూ. 1.5కోట్లతో అర్బన్ పార్కును ఏర్పాటు నాగార్జునసాగర్ అడవి ప్రాంతంలో ఉల్లాసంగా గడిపేందుకు సరికొత్త థీమ్‌లతో అర్బన్ పార్క్ అధికారులు అందుబాటులోకి తీసుకొస్తున్నారు.కృష్ణమ్మ అందాల వీక్షణం కోసం అటవీ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు అడవిలో నుంచి కృష్ణమ్మ అందాలు చూసేందుకు వ్యూపాయింట్ ఏర్పాటు అటవీ ప్రాంతం.. నాగార్జునసాగర్ డివిజన్ నుంచి దిగువన ఉన్న కృష్ణమ్మ సోయగాలను తిలకించేందుకు చర్యలు తీసుకుంటోంది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో నెల్లికల్ బీట్‌లో 250 ఎకరాల్లో రూ. 1.5కోట్లతో అర్బన్ పార్కును ఏర్పాటు చేసింది. ట్రిప్పుకు రూ. 1,000ల నుంచి రూ1,500లు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి 6:30 గంటల వరకు గంట చొప్పున సమయం కేటాయించారు.

**ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం**

వేటగాళ్ల నుంచి వన్యప్రాణులను కాపాడుకునేందుకు సమీప అటవీ గ్రామాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 'వన్యప్రాణుల చట్టం-1972' గురించి వివరిస్తున్నాం. వన్యప్రాణులను చంపితే ఎలాంటి శిక్షలు ఉంటాయో వారికి చెబుతున్నాం. అలాగే అటవీ సిబ్బందితో ప్రతినిత్యం పెట్రోలింగ్ చేస్తున్నాం. పటిష్ట చర్యలు చేపట్టడంతో వన్యప్రాణులను కాపాడుకోగలుగుతున్నాం. వన్యప్రాణులు తాగునీటికి ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వన్యప్రాణులను కాపాడుకోవడం మనందరి బాధ్యత.

- రవికుమర్ ఫారెస్టు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్

వన్యప్రాణుల సంరక్షణకు కృషి

అటవీ ప్రాంతంలో నివసించే వన్యప్రాణుల సంరక్షణే అటవీశాఖ ప్రధాన ధ్యేయం. వేసవిలో జంతువులు, పక్షులు, క్షీరదాల నీటి అవసరాలను తీర్చేందుకు అటవీ ప్రాంతాల్లో సాసర్ పిట్లను నిర్మించాం. తరచూ ట్యాంకర్లతో నీటిని నింపి వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు కృషి చేస్తున్నాం. వేసవిలో వన్య ప్రాణులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం.

- నీల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

# నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం





**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్**

**ప్రజా గొంతుక న్యూస్/హుజురాబాద్**

హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం మండలంలోని సింగాపూర్ గ్రామంలోని వొడితల ప్రణవ్ స్వగృహంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు ఎన్ఎస్ఐయుఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హాజరయ్యారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన అనంతరం మొదటిగా నియోజకవర్గానికి వచ్చిన బల్మూరి వెంకట్ కు వొడితల ప్రణవ్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బల్మూరి వెంకట్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని బల్మూరి వెంకట్ ను ఆయన కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని అనడానికి బల్మూరి వెంకట్ నిదర్శనమని అన్నారు. అతి చిన్న వయస్సులోనే వెంకట్ కు ఎమ్మెల్సీ వచ్చిందని అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్సీ నిధులను మంజూరు చేయాలని బల్మూరి వెంకట్ ను ఆయన కోరారు. ఇల్లందకుంట మండల కేంద్రంలోని అపరభద్రాద్రిగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధి కోసం, జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ బలమూరు వెంకట మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న దళిత బంధు, కొత్త రేషన్ కార్డ్ లు, అరు గ్యారంటీ లను అమలు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ నిధుల నుండి 50 లక్షలు హుజురాబాద్ అభివృద్ధికి కేటాయిస్తానని తెలిపారు. హుజూరాబాద్ ను పి వి జిల్లా గా మార్చుడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. నియోజక వర్గం లో అక్రమం గా తరలిస్తున్న ఇసుకను అడ్డుకుంటామనీ అన్నారు. హుజూరాబాద్ ప్రజలకు వొడితల ప్రణవ్ అందుబాటులో ఉంటారని, నియోజకవర్గ సమస్యలను పరిష్కరించేందుకు ఆయన కృషి చేస్తారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు నేరుగా తన వద్దకు రావద్దని వొడితల ప్రణవ్ ద్వారానే సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం సింగాపూర్ నుండి హుజూరాబాద్ కు ర్యాలీగా బయలుదేరి వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు వెళ్లారు. పూజలు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పొదుపు సంఘాల మహిళలకు సమగ్ర సర్వే నిర్వహించి ఆదుకోవాలి

**ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్ నల్లగొండ**

పొదుపు సంఘాల మహిళల డబ్బు బ్యాంకులో బలవంతంగా డిపాజిట్ ఎందుకుపావలా వడ్డీ రుణాలు ఎందుకు ఇవ్వడం లేదుప్రతి మహిళకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలిపాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్

పొదుపు సంఘాల మహిళల సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్టు అఖిల భారత ప్రజాతంత్రం మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు.ఈ రోజు దొడ్డి కొమురయ్య భవనంలో మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశం చేనబోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలు పైసా పైసా కూడబెట్టి దినదినం అభివృద్ధి చెందాలని ప్రయత్నాలు చేస్తుంటే బ్యాంకులో బలవంతంగా డిపాజిట్లు చేయించడం ఏమిటని వెంటనే డిపాజిట్లు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు.మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వకపోగా అధిక వడ్డీ వసూలు చేస్తున్నారని అన్నారు.మహిళలను లక్షాధికారులను చేస్తామన్న ప్రభుత్వాలు పొదుపు సంఘ మహిళల సమస్యలు పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పొదుపు మహిళల పిల్లలకు స్కాలర్షిప్స్ సౌకర్యం గతంలో ఇచ్చేదని నేడు అది లేదని వెంటనే స్కాలర్షిప్ మంజూరు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సమ భావన సంఘాలకు బిల్డింగ్ నిర్మించి ఇవ్వాలన్నారు. జిల్లాలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నెలకొల్పారని మంచి నీరైన దొరకడం లేదు కానీ బ్రాండ్ విస్కీలు దొరుకుతున్నాయని అన్నారు జిల్లా వ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచి బెల్ట్ షాపులు రద్దు అయ్యేవరకు పోరాడతామన్నారు. మునుగోడు తరహాలో బెల్ట్ షాపులను రద్దు చేయాలని, ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై అనేక పద్ధతులలో దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు హత్యలు



పెరిగిపోతున్నాయని పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు మద్యం గంజాయి డ్రక్స్ నియంత్రించడానికి జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఐద్వా ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలపై సమగ్ర సర్వే నిర్వహిస్తామని అన్నారు.ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ జిల్లా ఆఫీసు బేరర్స్ తుమ్మల పద్మ భూతం అరుణ కుమారి పాదురి గోవర్ధన,జిల్లా కమిటీ సభ్యులు చనగని సైదమ్మ గోలి వెంకటమ్మ ఎండి సుల్తానా.తంగెళ్ళ నాగమణి, బూరుగు కృష్ణవేణి కడకంచి అందాలు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం



**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 11 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి**

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం . వలిగొండ.మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఫ్రెండ్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆనంద్ ఐ ఇన్స్టిట్యూట్ హబ్సిగూడ వారిచే నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదవారికి ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన ఎఫ్ ఎస్ సి ఏ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. గత 42 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహించిన క్లబ్ వారు భవిష్యత్తులో మరిన్ని సామాజిక, సేవ కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రోగులకు ఉచిత మందులు మరియు ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా చేయబడుతుందని తెలియచేశారు. అనంతరం ఎఫ్ఎస్ఏ క్లబ్ వారు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని శాలువాతో సత్కరించి మెమెంటోను అందజేశారు. వైద్య శిబిరంలో దాదాపు 200 మందికి పరీక్షలు చేయించుకోగా 14 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ సి ఏ అధ్యక్షులు కొండూరు బాలరాజు ,ఎంపీపీ నూతి రమేష్, జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, ఎంపీటీసీలు పల్సం రమేష్, కుందారపు యశోద,. పల్లెర్ల భాగ్యమ్మ . ఎఫ్ ఎస్ సి ఏ గౌరవ సలహాదారులు పబ్బు ఉపేందర్ బోస్, సుంకి వెంకటేశం, కొండూరు భాస్కర్,ప్రభాకర్, స్వామిరాజు ,కాసుల వెంకన్న, యానాల సత్యనారాయణ రెడ్డి, కూర శ్రీను, పిట్టల రాజు,మురళి,రమేష్ కాసుల మధు,జగన్మోహన్, పాలకూర వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్.కు. భారతరత్న ఇవ్వాలి.

**యాదాద్రి భువనగిరి జిల్లా. ఫిబ్రవరి 11 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి:**



స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు భారతరత్న ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కాటేపల్లి వెంకటేశం గౌడ్. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందిన నందమూరి తారక రామారావు కు భారతరత్న ఇచ్చి గౌరవించాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో అంతోజి విశ్వరూప చారి తదితరులు పాల్గొన్నారు

## అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు**

మధిర మండలం వంగవీడు గ్రామంలో ఐలూరి సత్యనారాయణ రెడ్డి- రాజ్యలక్ష్మి దంపతుల మనుమడు చిరంజీవి శ్రీ నాగ మణికంఠ రెడ్డి అన్న ప్రాశన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వాచిందించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర%శీ% శెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు శివాలయం మాజీ చైర్ మన్ పాటిబండ్ల సత్యం బాబు దెందుకూరు సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణ కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీ కృష్ణ మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ ఎంపీటీసీ రామ కోటమ్మ - జనార్ధన రెడ్డి వంగవీడు మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగా అప్పారావు సైదేల్లి పురం మాజీ సర్పంచి పులిబండ్ల చిట్టిబాబు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా వుద్దండయ్య వంగవీడు గ్రామ శాఖ అధ్యక్షులు ఓబుల శ్రీనివాసరెడ్డి ఓబుల లక్ష్మారెడ్డి కృష్ణాపురం గ్రామ

మాజీ సర్పంచ్ కర్ణాటి రామరావు యన్నం కోటేశ్వరరావు దేవి శెట్టి రంగ పగిడిపల్లి డేవిడ్ కటికల సీతారామిరెడ్డి త్యాగం సుధాకర్ రెడ్డి భూక్యా రాంబాబు బోలెద్దు రాజేంద్ర చెరుకూరి సురేష్ దర్శి కృష్ణ దర్శి కిరణ్ చలపతి ఎన్ఆర్ఐ సైదులు అదిములం శ్రీనివాస్ పతేపురపు సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సబ్సిడీ అంటూ వచ్చి.. మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో ఓ మహిళ మెడలో బంగారపు గొలుసును ఎత్తుకెళ్లిన సంఘటన వెలుగులోకి వచ్చింది. అశ్వాపురం ఎస్సై సురేష్ కథనం ప్రకారం.. అశ్వాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి కార్యాలయం పక్కన ఉన్న . ఆర్.ఇంటికి గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి గ్యాస్ సబ్సిడీ కొరకు ఆధార్ కార్డును జతపరచాలన్నారు.ఆధార్ చూపించడానికి ఇంట్లోకి వెళ్తున్న లక్ష్మి మెడలోంచి గొలుసును లాక్కొని ఎత్తుకెళ్లారు. మహిళలుత స్మాత్ జాగ్రత్త.

## కాంగ్రెస్ పార్టీలో సిగిరిపురం గ్రామస్తులు కెఎల్ఆర్ సమక్షంలో చేరిక



**బిఆర్ఎస్ పార్టీ నుండి సిగిరిపురం గ్రామస్తులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిక**

ప్రజాగొంతుక// ప్రతినిధి// మహేశ్వరం// ఫిబ్రవరి 11

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం సిగిరిపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ సమక్షంలో పెద్ద ఎత్తున చేరడం జరిగింది

ఈ యొక్క కార్యక్రమంలో ....ఇంద్రకంటి వెంకటేష్,బండ నరసింహ,కొత్త మాస్ మురళి,కుండే కన్నయ్య,పాలమూరు నరసింహ,చిట్టి శ్రీకాంత్,కొత్త మాస్ ప్రభాకర్,ఇంద్రకంటి మల్లేష్ గౌడ్,తడకల సామేలు,ఇంద్రకంటి శేఖర్,తడకల వెంకటయ్య,డి వినయ్,బి పవన్,జి నరేష్,జై యాదగిరి,అచ్చు నాయక్,మరియు పార్టీ సీనియర్ నాయకులు...కాకి ఈశ్వర్,మహేశ్వరం మండల అధ్యక్షులు గద్దగూటి జంగయ్య,అల్లే కుమార్,ఏపూరి నరసింహ,పూతర్ల తీరు పాతయ్య,ఎక్స్ ఎంపీపీ మునవత్ పాండు నాయక్,ఇంద్రకంటి నరసింహ గౌడ్,ఆవ కొమురయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రస్తుత గ్రామ శాఖ రావుల సోమేష్,గండికోట శీను,తదితరులు కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున కెఎల్ఆర్ సమక్షంలో చేరడం జరిగింది

## అయోధ్య రామ మందిరం నుండి తెచ్చినటువంటి మఠాధిపత్యం బహుకరణ



**అయోధ్య రామ మందిరం నుండి తెచ్చినటువంటి మఠాధిపత్యం బహుకరించిన శ్రీశైలం శివ స్వాములు**
**మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డికి బహుకరించిన యువ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ సాయి కృష్ణారెడ్డి**

ప్రజా గొంతుక// ప్రతినిధి //మహేశ్వరం// ఫిబ్రవరి 11

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సాయి కృష్ణారెడ్డి మరియు శ్రీశైలం నుండి వచ్చినటువంటి పేద పండితులు శివ స్వాములు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్ర రెడ్డికి అయోధ్య రామ మందిరం నుండి తెచ్చినటువంటి మఠాధిపత్యాన్ని శ్రీశైలం వేద పండితుల ద్వారా బహుకరణ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది

## స్వయంకృషి..
## ఫుడ్ కోర్ట్ ని ప్రారంభించిన శంబిపూర్ కృష్ణ.



ప్రజా గొంతుక న్యూస్/కుత్బుల్లాపూర్ రంగారెడ్డి జిల్లా బ్యూరో చీఫ్ సురేష్..

దుండిగల్ మున్సిపల్ మల్లంపేట గ్రామంలో జై తుల్జా భవాని ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన టిఆర్ఎస్ నేత శంబిపూర్ కృష్ణ..

స్వయంకృషితో యువత ఫుడ్ కోర్ట్ బిజినెస్ లో రాణిస్తున్నారని యువత స్వయం ఉపాధి కల్పన కోసం మా వంతు సహాయం సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మల్లంపేట్ టిఆర్ఎస్ నాయకులు అనంత స్వామి ,రమేష్, నరసింహ, అరవింద్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఇంకెన్నాళ్లు

**చిలకనగర్ డివిజన్ ప్రధాన రహదారి డ్రైనేజీ సమస్య ను పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు**



**ప్రజా గొంతుక/ ఉప్పల్ ప్రతినిధి :**

ఉప్పల్ నియోజకవర్గం, చిలుక నగర్ డివిజన్ ప్రధాన రహదారిపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ పట్టించుకోని అధికారులు, నాయకులు. గత కొన్ని సంవత్సరాలుగా చిలుక నగర్ డివిజన్ ప్రధాన రహదారిపై డ్రైనేజీ పొంగిపొర్లుతున్న అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఆదివారం రోజున ప్రధాన రహదారికి ఇరువైపులా కూరగాయల వ్యాపారులు తమ వ్యాపారాలను నిర్వహిస్తారు, నడిరోడ్డుపై డ్రైనేజీ పొంగిపొర్లడంతో పాదాచారులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగునీరు వలన, డ్రైనేజీ వాసన తో కూరగాయలు కొనడానికి ఎవరూ రావడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. ఎన్నిసార్లు డ్రైనేజీ పై ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు, నాయకుల మధ్య సమన్వయ లోపంతో ఈ సమస్య గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లోనే ఉంది, ఇప్పటికైనా ప్రధాన రహదారిపై డ్రైనేజీ సమస్యను తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# బ్రైట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన సబితాఇంద్రరెడ్డి





**మల్టీస్పెషల్టి హాస్పిటల్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి**

ప్రజా గొంతుక //ప్రతినిధి// మహేశ్వరం// ఫిబ్రవరి 11

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బ్రైట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నీ ప్రారంభించిన సబిత ఇంద్ర రెడ్డి

మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం చౌక ధరలో ప్రజలకు అందించాలని సూచించారు ఆస్పత్రి యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారుఈ యొక్క కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్,పెద్దబావి ఆనంద్ రెడ్డి,ఫ్లోర్ లీడర్ స్వర్ణ గంటి అర్జున్,పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి,లిక్కి కృష్ణారెడ్డి,బోయపల్లి శేఖర్ రెడ్డి,భీమిడి జంగారెడ్డి,ఏనుగు రామిరెడ్డి,రమేష్ ముదిరాజ్,శ్రీనివాస్ రాజ్,పెద్ద బావి మహేందర్ రెడ్డి,సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులందరూ లేబర్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి



**జన్ సాహస్ మండల కోఆర్డినేటర్ రవీందర్**

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు లేబర్ కార్డులను వాటి ద్వారా వచ్చే ఇన్సూరెన్స్, వైద్య పరీక్షలు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల కోఆర్డినేటర్ రవీందర్ అన్నారు. కులకచర్ల మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద జన్ సా హస్ స్వచ్ఛంద సంస్థ మరియు సిఎస్సి లేబర్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని లేబర్ డిపార్ట్మెంట్ వారితో కలిసి రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ ప్రారంభించారు.అనంతరం భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జన్ సహస్ మండల కోఆర్డినేటర్ రవీందర్ మాట్లడుతూ...ఈ శిబిరం ద్వారా లేబర్ కార్డు ఉన్న ప్రతి కార్మికుడికీ 50 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు.రక్త పరీక్ష,షుగర్ పరీక్ష,మూత్ర పరీక్ష వీటితో మొత్తం 50 రకాల ఆరోగ్య పరీక్షలు చేస్తారని పరీక్షలు చేసుకునేందుకు లేబర్ కార్డు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.లేబర్ కార్డు పొందడంతో కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ వర్తిస్తుం దని ఇన్సూరెన్స్ తో పాటు కుటుంబంలో ఇద్దరు ఆడ కూతుళ్లకు పెండ్లిలకు ఒక్కొక్కరికి రూ. 30వేల చొప్పున ఇద్దరూ కూతుళ్లకు రెండు డెలివరీలకు ఒక్క డెలివరీకి రూ.30 వేల చొప్పున ఆర్థికసాయం వస్తుందన్నారు. అలాగే లేబర్ ఉన్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే 6.30 లక్షలు,సహజ మరణానికి 1.30 లక్షలు,ప్రమాదంలో అంగవైకల్యం చెందితే 5 లక్షల వరకూ లేబర్ డిపార్ట్మెంట్ నుండి ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. గ్రామంలో ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఎర్పాటు చేసినందుకు జన్సాహస్ సంస్థను అభినందించారు. కార్యక్రమంలో సిఎస్సి హెల్త్ క్యాంప్ క్యాంపు కోఆర్డినేటర్ విష్ణు వర్ధన్,సిబ్బంది వెంకటేష్,శిరీష, నరేందర్,నరేష్,జయసుధ,అనిల్, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాలకు హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు.



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మున్సిపాలిటీ పరిధిలో అంబారుపేట గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు చిలకా సత్యం సోదరుడు మనుమడు బారసాల కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో గుర్రాల రామకృష్ణా రెడ్డి కుమార్తె అనూష , నవీన్ రెడ్డి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం తోటమూల ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న మామునూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు మారబత్తుల జమలయ్య కుమారుడు తేజ, సింధూర ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మధిర మండలం వంగవీడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలూరి సత్యనారాయణ రెడ్డి మనుమరాలు అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో వివిధ హెూదాల్లో నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పంచామృత అభిషేకము,ప్రత్యేక పూజా కార్యక్రమం



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని స్థానిక శ్రీ నగరేశ్వర వాసవి కన్యకా పరమేశ్వరి సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం ఉదయం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకముతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను దేవస్థానం ప్రధాన కార్యదర్శి బుద్ధ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించరు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళీ హరిశ్చంద్ర గుప్తా,అరుగుల శ్రీనివాస్,బచ్చు రమేష్,యంసాని శ్రీనివాస్,తడకమల్ల నరసింహారావు,బుస్సా లింగం, పూజారులు ప్రసాద్ శర్మ,నరసింహ ప్రసాద్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక రవాణ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలి




**- విద్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్**
**-ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థికి ట్రైసైకిల్ అందజేత**

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ/స్టేషన్ ఘనపూర్:

విద్యఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ లో డిగ్రీ చదువుతున్న నిరుపేద దివ్యాంగుడు ఎడ్ల రాజశేఖర్ కు అతని ప్రయాణ సౌకర్యం నిమిత్తం రూ.10000/-ల విలువగల ట్రైసైకిల్ ను ఉచితంగా అందజేయడం జరిగింది.ఘనపూర్, ఎస్సీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో విద్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్ మాట్లాడుతూ రాజశేఖర్ కళాశాలకు వెళ్ళడానికి ఇబ్బందిపడుతున్నాడని గమనించి అతడు రోజు హాజరయ్యేందుకు ఫౌండేషన్ ద్వారా ట్రైసైకిల్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.విద్యాసంస్థలకు వెళ్ళేందుకు వీలుగా దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేకంగా రవాణ సౌకర్యాన్ని కల్పించి వారి విద్యాభివృద్ధికి తోడ్పాలని అన్నారు.ఈ సందర్భంగా దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి కలకోట్ల నరేందర్,సభ్యులు రాపాక సోమయ్య,బిటవరపు శ్రీధరస్వామి, గజ్జల స్వరూపరాణి,సొన్నాయిల కృష్ణవేణి,నెల్లుట్ల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యార్థులకు తీవ్ర అన్యాయం

-మోదీరాందేవ్ యాదవ్

యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 11 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారని వలిగొండలోని.గాంధీ చౌరస్తా వద్ద నిరసన తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని తీవ్ర అన్యాయం చేసిందన్నారు బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ అన్నారు . ఆయన.మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటన్ బడ్జెట్లో విద్యా రంగానికి కేవలం 7.8 అంటే 21389 నిధులు కేటాయించడం అన్యాయం గతంతో పోలిస్తే 1.3 నిధులు మాత్రమే ఎక్కువ కేటాయించారు రాజ్యాంగం లోని కోటరీ కమిషన్ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20% నిధులు కేటాయించాలంటే కేవలం 7.8 శాతం నిధులు కేటాయించడం అన్యాయం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల ఊసే లేదు బడ్జెట్లో సంక్షేమ హాస్టళ్లకు మెస్చార్జీలు ఇస్తామన్న ఆలోచన లేదు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నిధులు కేటాయించలేదనార్ మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ అని చెప్పి కేవలం 500 కోట్లతో 570 మండలాలలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఎలా నిర్మిస్తారు 900 గురుకుల పాఠశాలకు 1500 కోట్లతో ఎలా నిర్మిస్తారు యూనివర్సిటీలను 2000 కోట్లతో అభివృద్ధి చేస్తామని చెప్పి 500 కోట్లు ఇవ్వడం దుర్మార్గం కొత్త యూనివర్సిటీల మాటే లేదు విద్యను వ్యాపారం చేయొద్దని అన్నారు.భారత రాజ్యాంగంలో ఉన్న గత ప్రభుత్వం ప్రవేట్ సంస్థలకు దోచిపెట్టింది ఈ ప్రభుత్వం అలా చేయకుండా విద్యార్థి సమస్యలను పరిష్కరించాలి బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 15 నుండి 20% నిధులు కేటాయించాలి పేద విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని అన్నారు ఈ సమావేశంలో గొలుసుల మధు,మల్లయ్య, విద్యారత్నం, క్రాంతి కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీహరి, లింగస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు





**దేశానికి రాహుల్ గాంధీ ప్రధానిమంత్రి కావాలి..**

కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి.ప్రజా గొంతుక న్యూస్/కుత్బుల్లాపూర్/రంగారెడ్డి జిల్లా బ్యూరో చీఫ్ సురేష్మెజారిటీ పార్లమెంటు సీట్లు గెలిచి రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరికల సందర్భంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ నుండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కొలన్ హన్మంత రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలుచేరికల సందర్భంగా నిర్వహించిన సభకు ముఖ్య అతిథులుగా మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జ్,రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి,సహకార శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి,

మేడా కళ్యాణి శ్రీనివాస్ రావు దంపతులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ వీరబాబు గౌడ్, దగ్గుబాటి సత్యనారాయణ రెడ్డి , దాసరి చందు గార్ల ఆధ్వర్యంలో సుమారు 2 వందల మంది కాంగ్రెస్ పార్టీ లోకి చేరిక పార్టీ లోకి చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన తుమ్మల, సింగిరెడ్డి మరియు నియోజకవర్గ నాయకులుచేరికల అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చిన నాయకులు, కార్యకర్తలను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాంకాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కడుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యత మాది మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని తిరిగి కైవసం చేసుకుందాంగౌరవ ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది డైనమిక్ లీడర్ రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన్ని బలోపేతం చేయాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో మన సత్తా చాటాలి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్ నియోజకవర్గాలను గెలిపించుకుని దేశంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే మన లక్ష్యం రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేసేవరకూ మనం నిద్ర పోకుండా కష్టపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది .ఈ కార్యక్రమంలో వీరితోపాటు టిపిసిసి జనరల్ సెక్రటరీలు నర్సారెడ్డి భూపతి రెడ్డి,కందాడి జ్యోత్స్న శివారెడ్డి, సొంఠిరెడ్డి పున్నా రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి భవానీ రెడ్డి, నియోజకవర్గ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖరరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి,ఏ,బి బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్,బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి గార్లు మరియు నియోజకవర్గం లోని మున్సిపల్, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్ళు మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మరియు పాలకవర్గనికి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం






ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

బోనకల్ మండలం తూటి కుంట్ల గ్రామంలో మాజీ సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ కి మరియు పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ 5 సంవత్సరాల కాలంలో సర్పంచ్ చాలా అంకితభావంతో గ్రామంలో అనేకమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పాలకవర్గం యొక్క సహకారంతో గ్రామాన్ని ప్రగతి పథంలో ఉంచే దానికి నిర్విరామంగా కృషి చేసినారు. అది త్రాగునీరు కానీ మరియు కరోనాకష్టకాలంలో పారిశుద్ధ్యనికి సంబంధించినటువంటి కార్యక్రమాలు కానివ్వండి మరియు ప్రజలకు ఆరోగ్యానికి సంబంధించినటువంటి అనేక వారికి తగు వైద్యం అందే విధంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేకసేవా కార్యక్రమాల్లో పాల్పంచుకుంటూ గ్రామంలో ప్రజల అవసరాలకు తగ్గట్టుగా వారికి రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థను మరియు కరెంటు సౌకర్యాన్ని కల్పిస్తూ ప్రజలకు ఈ ఐదు సంవత్సరాలు నిర్విరామంగా కృషి చేసినటువంటి సర్పంచి నోముల వెంకట నరసమ్మ ని మరియు ఉపసర్పంచ్ కొండలరావు ని మరియు పాలకవర్గ సభ్యులను ఎంపీపీ కంకణాల సౌభాగ్యం మరియుగ్రామ స్పెషల్ ఆఫీసర్ మరియు గ్రామ సెక్రెటరీ తాళ్లూరి గోపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సెల్ఫ్ డ్రైవ్ కార్ మరియు కన్సల్టెన్సీ ప్రారంభోత్సవం



-దుద్దిల శ్రీను బాబు

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా రామగిరి మండల పన్నూర్ గ్రామంలో పెరుమాండ్ల శ్రావణ్ గౌడ్ యెక్క నిత్యస్వి నూతన సెల్ఫ్ డ్రైవ్ కార్ మరియు కన్సల్టెన్సీ దుద్దిల శ్రీను బాబు ప్రారంభోత్సవం చేసిన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిండి గ్రామంలో ఎవరు చనిపోయిన ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న యువత చేయూత సభ్యులు



ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి:

యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో 21 మంది గ్రూప్ సభ్యులుగా ఏర్పడి ఆర్థిక సహాయం అందజేస్తున్న యువత చేయూత సభ్యులు శనివారం సింగజోగి ముత్తమ్మ చనిపోవడంతో వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువత చేయూత సభ్యులు పున్న దినేష్,బాదమోని శ్రీనివాస్ గౌడ్,ఏటి కృష్ణ,జబ్బు శ్రీశైలం, నూకంవెంకటేష్,అబ్దుల్ ఖయ్యుమ్,నూనె జనార్దన్,కొట్ర మధు,దుబ్బ రవి,గౌస్ మెడికల్ గుర్రంశేఖర్,పులిజాలరమేష్,మునగపాటి శ్రీను,చింతపల్లి నరేష్,అవుట మల్లేష్, బికుమండ్ల రంగయ్య, నూకం ఆంజనేయులు,బొల్లె శైలేష్, శ్రీపతి రావు,రమేష్ గోల్డ్,శివ శంకర్,పాల్గొన్నారు.

# జగన్నాధపురం లో రోడ్డు అక్రమణల తొలగింపు



ప్రజా గొంతుక ఫిబ్రవరి 11 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

ములకలపల్లి మండలంలో జగన్నాధపురం గ్రామంలో పాల్వంచ – దమ్మపేట ప్రధాన రహదారి కావడం తో వ్యాపారస్తులు పూర్తిగా రోడ్డు ను ఇరువైపులా ఆక్రమించుకొని వ్యాపారం నిర్వహిస్తు ప్రజలకు,ప్రయాణికులకు,వాహనాదారుల కు ఇబ్బందికరంగా మారడంతో.ములకలపల్లి మండల ఎస్సై రాజమౌళి చొరవతో జగన్నాధపురం రహదారి ఆక్రమణలను తొలగించారు.ఆదివారం నాడు ఈ మేరకు రోడ్లు భావనల శాఖ అధికారులు,స్థానిక నాయకులతో కలసి రాజమౌళి జగన్నాధపురం లో పాల్వంచ – దమ్మపేట ప్రధాన రహదారి పూర్తిగా ఆక్రమణకు గురైంది.రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణదారులు రోడ్డును పూర్తిగా అక్రమిచి రోడ్డుపైనే వ్యాపారం చేస్తున్నారు.దీనిపై అనేక సార్లు సంబంధిత దుకాన యజమానులతో మాట్లాడిన ఫలితం లేదు.దీనివలన ఈ రోడ్డుపై ప్రయాణం ఇబ్బందిగా మారింది,అనేక రోడ్డు ప్రమాదాలు సైతం అనేకం జరిగి ప్రజలు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి.ఈ క్రమంలో స్థానిక పౌరుల పిర్యాదు మేరకు స్థానిక ఎస్సై రోడ్లు భావనల శాఖ అధికారుల సహాయంతో ఈ ఆక్రమణలు తొలగించారు.

# తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన భరణి బాబు

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి



పార్లమెంటు గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం తహసిల్దార్ ఎంపిడిఓ పోలీస్ అధికారుల బదిలీలను చేపట్టింది. అందులో భాగంగానే ఇక్కడ పని చేస్తున్న తహసిల్దార్ అనంత రామకృష్ణను హన్మకొండ జిల్లాకు బదిలీ అవడంతో ఆదివారం నాడు బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ అనంత రామకృష్ణ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిప్యూటీ తహసిల్దార్ భరణి బాబు కు తాహసిల్దార్ గా బాధ్యతలను అప్పగించారు. అనంతరం బదిలీపై వెళ్ళుతున్న తహసిల్దార్ అనంత రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణం అని అన్నారు. నా వృత్తి ధర్మాన్ని తూచా తప్పకుండా నిర్వహించడానికి సహకరించిన మండల ప్రజలకు అధికారులకు ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు.

# పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కుంట పోశెట్టి

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఫిబ్రవరి 11



తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు అండ్ చైర్మన్ శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లా కమీటీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది కుంట పోశెట్టి ని వడ్డెర సంఘము జిల్లా అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఏనుకోవడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు విచ్చేసి మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచింది. ప్రభుత్వాలు మారుతున్నాయి పాలకులు మారుతున్నారు కానీ వడ్డెర్ల బతుకులో ఎలాంటి మార్పు రావడం లేదు. వడ్డెర్ల బతుకులు మారి వారి జీవితాల్లో మార్పు రావాలంటే

ఈ అసెంబ్లీ సమావేశలో

1) వడ్డెర కులాన్ని బీసీ నుండి తొలగించి ఎస్టిలో జాబితాలో చేర్పించి కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపాలి

2) చదువుకునే వడ్డెర విద్యార్థిని విద్యార్థులకు గురుకుల పాఠశాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

3) వడ్డెర కార్మికులు వృత్తిలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

4) వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి

5) వడ్డెర కాంట్రాక్టర్లకు ప్రభుత్వ పనుల్లో 20 శాతం %జువీణ% లేకుండా పనులు కేటాయించి బండ క్వారీలపై వడ్డెర్లకు పూర్తి హక్కు కల్పించాలి

6) వడ్డెర జనాభా ప్రాతిపాదికన రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని

రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లెపు బాలకృష్ణ

జిల్లా కార్యదర్శి బొంత భారత్ శ్రీకాంత్ మరియు ఆవుల కనకరాజు కోట చిన్న సమ్మయ్య పల్లపు వెంకటస్వామి కోట సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అబ్బాయి కర్ణాటక అమ్మాయిల కులాంతర ప్రేమ వివాహం





//ప్రజాగొంతుక న్యూస్// ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి// ఫిబ్రవరి 12//

మంచిర్యాల జిల్లా చెన్నూర్ కు చెందిన తోకల రాకేష్ బెంగళూరులో ఉద్యోగం చేస్తుండగా కర్ణాటక రాష్ట్రము లోని బెంగళూరు కు చెందిన కళ అనే అమ్మాయితో పరిచయం ఏర్పడి ప్రేమగా మారి మూడు సంవత్సరంల నుండి ప్రేమించుకుంటున్నారు. ప్రస్తుతం అమ్మాయి బెంగళూరులో చదువుకుంటుండగ అమ్మాయి తల్లి తండ్రులు గతంలోనే మరణించారు. వీరిద్దరూ మేజర్లు అయినప్పటికీ అబ్బాయి అమ్మాయి కులాలు వేరు కావడంతో ఇరువురి బంధువులను ఒప్పించి ఆదివారం మంచిర్యాల ఆర్యసమాజ్ లో బంధువుల సమక్షంలో హిందు సాంప్రదాయ బద్ధముగా వివాహం చేసుకున్నారు. మంచిర్యాల ఆర్యసమాజ్ చైర్మన్ డాక్టర్ అయోధ్య రామయ్య, డైరెక్టర్ రిటైర్డ్ సబ్ రిజిస్టర్ నర్సయ్య మరియు కమిటీ లీగల్ అడ్వైజర్ మరియు స్థానిక న్యాయవాది నటేశ్వర్లుల ఆధ్వర్యంలో వివాహం జరుగగా, కొత్త నవ దంపతులను కమిటీ సభ్యులు మరియు కుటుంబ సభ్యులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా న్యాయవాది నటేశ్వర్ మాట్లాడుతూ పెద్దలను ఒప్పించి ప్రేమ వివాహం చేసుకోవడమే కాదు జీవితంలో ఎంతో కలిసి మెలిసి జీవిస్తూ ఇతరులకు ఆదర్శముగా నిలుస్తు మంచి పేరు తెచ్చుకోవాలని, మేజర్లు అయి ప్రేమించుకున్న యువతీ యువకులు మరియు పెళ్లి చేసుకోవాలన్న పేద వారు మా సంస్థను సంప్రదిస్తే వివాహలు జరిపిస్తమన్నారు. ఇంకా ఈ వివాహ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, నాగరాజు, సంతోష్, రమేష్ మరియు ఇరువురి నవ దంపతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గాం చలో గర్ చలో



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

గాం చలో గర్ చలో అభియాన్ కార్యక్రమంలో బాగంగా ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఆరెగుడెం గ్రామంలో గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలకు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు గురించి గ్రామములోని కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను కలవడం జరిగింది. అలాగే గ్రామంలోని విద్యావంతులను రైతులను మహిళలను యువకులను కలవడం%స్త్ర% జరిగింది. అలాగే బిజెపి సీనియర్ నాయకులు మన్నే ప్రతాప్ రెడ్డి ఆరేగుడెం గ్రామంలోని వారి ఇంటికి వెళ్ళి ఆరిగుడెం ప్రవాసి ఉడుగు యాదయ్య గౌడ్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునగాల తిరుపతి రెడ్డి కట్ట కృష్ణ బూతు అధ్యక్షులు అనంతుల ఐలయ్య మునగాల విజయేందర్ రెడ్డి ఉయ్యాల లింగుస్వామి బోయ నరసింహా ఉయ్యాల పరమేశ బద్దం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



**బాల్య స్నేహితుడు బాబు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన.అంజి, వేణు, శ్రీకాంత్, రామకృష్ణ,చిన్ననాటి మిత్రులు.**

## శిఖర స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న

– బిజెపి రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి,



కంగ్టి, ఫిబ్రవరి 11, ప్రజా గొంతుక న్యూస్ :–

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల కేంద్రంలో అత్తునుర్ గ్రామంలో ఏడు రోజుల సప్తహ తరువాత ఆదివారం నంది శిఖర స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ యం.జైపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు మరియి అత్తునుర్ గ్రామ ప్రజలు ,మల్చమ సొసైటీ చైర్మన్ న్యాయవాది బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి శివాజీ పాటిల్ ,మాజీ సొసైటీ చైర్మన్ శంకర్ రెడ్డి,ఎంపిటిసి పురుషోత్తం రెడ్డి,ఎక్నాథ్ పాటిల్,వేణుగోపాల్ రెడ్డి,కార్తీక్ రెడ్డి,విజేందర్ రెడ్డి,సతీష్ రెడ్డి,గోవింద్ రావ్, మోహన్,అఫ్సార్ దిల్దార్, శ్రీనివాస్,సాయి పటేల్, దిలీప్, రాహుల్, పవన్, రమేష్, అనిల్ యాదవ్, సంగమేష్, అరుణ్ గౌడ్, యాదయ్య, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు విప్లవ పార్టీల ఐక్యతా

# మహాసభలను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక ఫిబ్రవరి 11 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

అశ్వారావుపేట మండలం లో కొత్త కావడిగుండ్ల గ్రామ పార్టీ కార్యాలయంలో మార్చి మూడు,నాలుగు,ఐదు తేదీలలో జరిగే మూడు విప్లవ పార్టీల ఐక్యతా మహాసభ మరియు బహిరంగ సభలా పోస్టర్ల ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ పోస్టర్లు ఆవిష్కరణ ను ఉద్దేశించి సిపిఐయంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అశ్వారావుపేట మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు మాట్లాడుతు. నేడు భారతదేశంలో ఫాసిస్టు ప్రమాదం పెరుగుతుందని ఈ తరుణంలో విప్లవ కారులంతా ఐక్యంగా పోరాడాలని అలాగే మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో జరుగుతున్న మూడు విప్లవ పార్టీల ఐక్యతా మహాసభకు,బహిరంగ సభకు లకు పార్టీ కార్యకర్తలు అందరూ ప్రచారం,నిర్మాణం,ఫండ్స్ సేకరణలో కృషిని కొనసాగించాలని అలాగే మార్చి 3 నా ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు మన అశ్వారావుపేట మండలం నుండి ప్రజలను కదిలించి బహిరంగ సభను విజయవంతం చేయాలని. పార్టీ శ్రేణులకు పిలుపునిస్తూ దేశంలో ధనవంతులు పెరుగుతున్నారు,ఆకలి పేదరికం,నిరుద్యోగ సమస్యలు రోజు రోజుకు వస్తున్నాయని ప్రజలకు వస్తున్న సమస్యలు మీద ఐక్యంగా పోరాడాలని అందుకే మూడు విప్లవ పార్టీలు ఆలోచన చేసి మూడు విప్లవ పార్టీలు ఐక్యంగా కాబోతున్నాయని ఈ సందర్భంగా మాట్లాడరు. ఈ కార్యక్రమంలో సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కొత్త కావడిగుండ్ల గ్రామ కమిటీ సభ్యులు జెడ్డి బుచ్చయ్య కొమరం భీమరాజు వాసం పోతురాజు కణితి గోపాలరావు పూనెం ముత్యాలు కంగాల వెంకయ్య కణితి జోగారావు కొమరం మంగరాజు పి వై ఎల్ గ్రామ నాయకులు కొమరం పరమేష్ కొమరం లక్ష్మణ్ రావు సోడెం పౌల్ రాజు అరుణోదయ గ్రామ



నాయకులు కంగాల చిన్న వంగరావు సరియం గౌష్ కొడె మంగరాజు సోడెం గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పించన్ సమస్యలు వెలుగులోకి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పిపల్ పహాడ్ గ్రామంలో ఆర్టీఐ రక్షక్ టీం సభ్యులు రోశనగారి యాదయ్య,బుగ్గరాములు,పించన్ సమస్యలపై గ్రామస్తులను విచారణ చేయగా విస్తూపోయే నిజాలు బైటికి వచ్చాయి. అసలైన లబ్ధిదారులను గుర్తించి పింఛన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన గ్రామ పాలకులు అధికారులు. పిపల్ పహాడ్ గ్రామంలో గుండేబోయిన కేతమ్మ 53 సంవత్సరాలు 100 శాతం మానసిక వికలాంగురాలు ఒంటరి మహిళ తనకు 200 రూపాయిల పించన్ ఉన్నపుడు నాలుగు సంవత్సరాలు పించన్ అందుకొని గత 10 సంవత్సరాలుగా ఆమెకు పించన్ ఇవ్వకపోవడం బాదకల్గించేవిషయం..గ్రామంలో అసలైన లబ్ధిదారులు చాలా మంది ఉన్నట్లు పరిశీలనలో గుర్తించడం జరిగింది. వారికి ఈ కొత్త ప్రభుత్వంలో పింఛన్లు మంజూరు చేయాలని ఆర్టీఐ రక్షక్ టీం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ రక్షక్ టీం సభ్యులు రోశనగారి యాదయ్య,బుగ్గ రాములు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క





ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/

ఐటిడిఎ ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి అంకిత్ ఐఏఎస్. తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో ఏజెన్సీ అకులవారీ ఘనపురం లోని గిరిజన భవన్ లో ఐటీడీఏ ఏటూరునాగారం అధ్వర్యంలో జరుగుతున్న 6వ తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ పోటీలకు ముఖ్య అతిథిగా అంకిత్ ఐఏఎస్ సర్ పలుగోని దీపారాధన చేసి ప్రారంభించడం జరిగింది. గిరిజన విద్యార్థులు చదువు తో పాటు అన్ని రంగాల్లో ముందు వుండాలి అని గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం ఐటీడీఏ ఏటూరునాగారం తరుపున అన్నిరకాల సహకారం వుంటుంది అని తెలిపారు.. అలాగే కరాటే పోటీలకు వస్తున్నా 600 మంది విద్యార్థినీ విద్యార్థులకు 40 మంది కోచ్ లకు భోజన సదుపాయంతో పాటు వసతి ఏర్పాట్లను కావాల్సిన భాహుమతుల ను కూడా ఐటీడీఏ ఏటూరునాగారం తరుపున అంకిత్ ఐఏఎస్ ఏర్పాట్లు చేయడం జరిగింది.

## ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా.

అనునిత్యం ప్రజల్లోనే ఉంటా.

బిఆర్ఎస్ కౌన్సిలర్ అనంతస్వామి.



ప్రజా గొంతుక న్యూస్/దుండిగల్/మల్లంపేట్ బ్యూరో చీఫ్ సురేష్.

మల్లంపేట్ 24 వార్డు కౌన్సిలర్ మాజీ సర్పంచ్ అర్కల అనంత స్వామి ముదిరాజ్ 60 గజాల గణేష్ నగర్ పలు సమస్యలపై కాలనీవాసులతో చర్చించడం జరిగింది, రాక్ కటింగ్, డ్రైనేజ్, మంచినీటి నల్లాలపై, వీధి స్తంభాలు, మరియు వీధిలైట్లపై, కాలనీవాసుల సమస్యల అన్నింటిపై అతి త్వరలో ఒక నెల రెండు నెలల్లో పరిష్కరిస్తానని ఇప్పుడు రాక్ కటింగ్ జరుగుతున్నది కాబట్టి రాక్ కటింగ్ అయిపోయిన వెంటనే మిగతా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 24 వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గండిగూడెం రమేష్ , మరియు మాజీ వార్డ్ మెంబర్ గండిగూడెం నరసింహ,కాలనీవాసులు సాయిరాం రెడ్డి విజయేందర్ రెడ్డి మరియు గణేష్ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎస్ టి యు జిల్లా కార్యవర్గ సమావేశం



ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 11 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం )

స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ (ఎస్ టి యు టి ఎస్ )భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కార్యవర్గ సమావేశంఈరోజు శేషగిరిభవన్ లో జరిగింది. ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు బి.మంగిలాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.చందర్, అసోసియేట్ అధ్యక్షురాలు ఎం. జ్యోతిరాణి, ఉపాధ్యక్షులు ఎ. మోహన్, కొత్తగూడెం మండలం అధ్యక్షులు జి. రమేష్, జిల్లా కార్యదర్శి బోడా వెంకట్, బి. రాజువలి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన పి ఆర్ సి కమిటీలో ఏజెన్సీ అలవెన్స్ పెంచాలనీ, డిప్యుటేషన్లు రద్దు చేయాలి, ఎఫ్ ఎల్ ఎన్ , ఉన్నతి పేరుతో టీచర్స్ పై ఒత్తిడి తగ్గించాలనీ,10%ష్ట్ర% క్లాస్ బోదించే టీచర్స్ కు క్యాజువల్ లీవ్స్ వెసులుబాటు కల్పించాలనీ, సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలనీ ఈ సమావేశంలో తీర్మానం చేశారు.

## మాజీ గ్రామ సర్పంచ్ కి ఘన సన్మానం



ప్రజా గొంతుక న్యూస్ /జనగామ రూరల్ (ఫిబ్రవరి11):

మండలంలోని మరిగడి గ్రామ మాజీ సర్పంచ్ ఇట్టబోయిన రజిత శ్రీనివాస్ దిగ్విజయంగా సర్పంచ్ పదవి కాలం ముగిసిన సందర్భంగా పదవ తరగతి 2002-03 బ్యాచ్ స్నేహితులు ఘనంగా వారిని సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ప్రోత్సహం మరువలేనిది అని,గ్రామ అభివృద్ధి లో నా వంతు బాధ్యత నిర్వహించానని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు పుట్ట ఎలేందర్,బాల్నే కరుణాకర్, నాగరపు గణేష్,బోడరాజు,కర్రె కమలాకర్,దుస్సా అరుణ్ కుమార్, బోడా పెద్దాపురం,శీను నాయక్,దుబ్బాక రాము,బోడా స్వామి,కూరకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ శేఖర్ ఫోటో స్టూడియో ను ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్

ప్రజా గొంతుక

గద్వాల టౌన్.................



గద్వాల పట్టణంలోని సుంకులమ్మ మెట్టు వద్ద ఎస్.ఎస్ శేఖర్ ఫోటో స్టూడియో ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ చేతులమీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ యువత ఉపాధి అవకాశాలు కల్పించుకోవడంలో స్వయం కృషితో ఎదగాలని యువతకు సూచించారు. వృత్తి ఎదైనా పని చేయాలనే సంకల్పంతో ముందుకు పోతే ఉపాధి అవకాశాలు వస్తాయని సరితమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు, శ్రీనివాస్ గౌడ్, పెదొడ్డి రామకృష్ణ, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.



# కారుకు ఓటు వేస్తే మురికి కాలువలో వేసినట్లే

## -దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

పాపన్నపెట్ ప్రజా గొంతుక న్యూస్ :

మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థిని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం పథకమైన ప్రసాద్ దర్శన్ నిధులతో ఏడుపాయల వనదుర్గమ్మ క్షేత్రాన్ని పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని దుబ్బాక మాజీ ఎమ్మెల్యే, భాజపా రాష్ట్ర కార్యదర్శి రఘునందన్ రావు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని మంజీరా గార్డెన్ లో మండల స్థాయి విస్తృత కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఓట్ల ముందు ఒక మాట.. ఓట్ల తర్వాత ఒక మాట చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. ఓట్లకు ముందు ఏడుపాయల అభివృద్ధి కోసం రూ.100 కోట్లు కేటాయిస్తున్నామని తప్పుడు ప్రకటనలు చేసి రూ.100 కూడా ఖర్చు చేయలేదని ఎద్దేవా చేశారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే మురికి కాలువలో వేసినట్లన్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్ లో రెస్టు తీసుకోవడానికి తప్ప ప్రజల కోసం పనిచేయదన్నారు. మెదక్ లో బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ లేకున్నా మెదక్ నుండి ఎలుకతుర్తి వరకు రూ.16 కోట్ల నిధులతో 765 కిలోమీటర్లు జాతీయ రహదారి నిర్మించిందన్నారు. అంతేకాకుండా మెదక్ కు రైలు తెచ్చిన ఘనత బీజేపీదేనన్నారు. పల్లెల్లో వేసిన సీసీ రోడ్లు, వీధిలైట్లు, మరుగుదొడ్లు, శ్మశానవాటికలు, ఉపాధి హామీ పనులన్నీ కేంద్ర ప్రభుత్వం చేసిందేనని గుర్తు చేశారు. పదవీకాలం ముగిసిన సర్పంచులకు కేంద్ర ప్రభుత్వం గురించి చాలా తెలుసన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో పార్టీలకతీతంగా ఇంటింటికీ వెళ్లి మోడీ పేరుతో ఓట్లు అడగాలన్నారు. 1999లో ఆలె నరేంద్రను ఎంపీగా గెలిపించిన ఘనత పాపన్నపేట మండలానికే దక్కిందన్నారు. కేంద్రంలో మూడోసారి మోడీ గెలుపు ఖాయం అయిందన్నారు. కావున ఆ ప్రభుత్వంలో బీజేపీ కి సంబంధించిన మెదక్ ఎంపీని గెలిపించి పార్లమెంటుకు పంపితే మెదక్ జిల్లాను అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ రామదండుగా, సైనికులుగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల్లోకి ఏ విధంగా వెళ్లి ఓటును ఎలా అభ్యర్థించాలో కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, అసెంబ్లీ ఇంచార్జ్ పంజా విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, నందా రెడ్డి, మండల అధ్యక్షుడు బికొండ రాములు, నాయకులు సంతోష్ చారి, నరేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.




## 13 నా నల్గొండ భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో ఈనెల 13వ తారీకున నల్గొండలో జరగబోయే భారీ బహిరంగ సభ సందర్భంగా చలో నల్గొండ భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్ రిలీజ్ చేసిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరిగి నుండి 20 బస్సులు 100 కార్లలో బహిరంగ సభకు భారీ ఎత్తున వెళ్లి సభను విజయవంతం చేస్తామని వారు తెలియజేయడం జరిగింది వారితో పాటు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు పరిగి సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి సురేందర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ కౌన్సిలర్ ఆలీ నాగేశ్వర్ జాక్ రవి కుమార్ స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## శిఖర స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న




– బిజెపి రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి,

కంగ్టి, ఫిబ్రవరి 11, ప్రజా గొంతుక న్యూస్ :-

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల కేంద్రంలో అత్తునుర్ గ్రామంలో ఏడు రోజుల సప్తహ తరువాత ఆదివారం నంది శిఖర స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ యం.జైపాల్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో శివ స్వాములు మరియి అత్తునుర్ గ్రామ ప్రజలు ,మల్చమ సొసైటీ చైర్మన్ న్యాయవాది బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి శివాజీ పాటిల్ ,మాజీ సొసైటీ చైర్మన్ శంకర్ రెడ్డి,ఎంపిటిసి పురుషోత్తం రెడ్డి,ఎక్నాథ్ పాటిల్,వేణుగోపాల్ రెడ్డి,కార్తీక్ రెడ్డి,విజేందర్ రెడ్డి,సతీష్ రెడ్డి,గోవింద్ రావ్, మోహన్,ఆఫ్సార్ దిల్దార్, శ్రీనివాస్,సాయి పటేల్, దిలీప్, రాహుల్, పవన్, రమేష్, అనిల్ యాదవ్, సంగమేష్, అరుణ్ గౌడ్, యాదయ్య, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదానం







ప్రజా గొంతుక గద్వాల టౌన్.........

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గద్వాల పట్టణానికి చెందిన బండల వెంకట్ రాములు జన్మదినం సందర్భంగా జిపిఏ అసోసియేషన్ వారు, జె . యజ్ఞవి జన్మదిన సందర్భంగా వారి తండ్రి జె . గిరిబాబు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం జరిగింది.దాదాపు 200 మందికి అన్నదానం చేశారు .ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలు ,వారికి సహాయకులుగా వచ్చేవారికి ఈ అన్నదాన కార్యక్రమం ఎంతోమందికి ఉపయోగపడుతుందని శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదాన ట్రస్టు నిర్వాహకులు మరిడి శ్రీకాంత్, బాలాజీ, వెంకటరమణ లు తెలిపారు. వివిధ సందర్భాలను పురస్కరించుకొని అన్నదానం చేయాలనుకున్న దాతలు తమను సంప్రదిస్తే వారికి నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ తరఫున తగు సహకారం అందజేస్తామని వారు తెలియజేశారు. నిర్వాహకులు మరిది శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని ఆకలితో ఉన్న 200 మందికి ఈరోజు ఆకలిని తీర్చిన దాతలు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఒకరోజు అన్నదానం కోసం ముందుకు వచ్చే దాత 3116 రూపాయలు చెల్లిస్తే ఆ దాత పేరుపై ఒకరోజు అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

## గంజాయి నీ పట్టుకున్న పోలీసులు



ప్రజా గొంతుక న్యూస్ /ఫిబ్రవరి 11/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ల పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ పెద్ద కుమార్ మాట్లాడుతూ విద్యానగర్ లోని చింతలచెరువు కట్టమీద గల కట్ట మైసమ్మ గుడి దగ్గర కొందరు యువకులు గంజాయి తీసుకువచ్చి త్రాగుతున్నారని విశ్వసనీయ సమాచారంతో 2024 ఫిబ్రవరి 10 శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో చుంచుపల్లి ఎస్సై తన సిబ్బందితో వెళ్లి పట్టుకోవడం జరిగింది .పట్టుకున్న నిందితులు దొమ్మేటి మధు, గొల్లపల్లి మోహన్, షేక్ హుస్సేన్, ఇరగ దిండ్ల రాహుల్, బొంకురి రోహిత్ ,కోవెల పొడి సాయి భరత్ ,మరి కొంతమంది పరారీలో పరారీలో ఉన్నారని మీరు సుందర్ కుమార్, పాల శివ, శ్రీకాంత్ ,ఉదయ్, ప్రేమ్ కుమార్, చింటూ, అరవింద్, వంశీనాథ్ అని తెలియజేశారు. ముద్దాయిలు కొత్తగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన వారని వీరు గత సంవత్సరం నుండి గంజాయి తెచ్చుకుని చింతలచెరువు గట్టుపై కట్ట మైసమ్మ గుడి దగ్గర త్రాగటం త్రాగే వాళ్లకు చిన్నచిన్న పొట్లాలుగా చేసి అమ్మడం చేస్తున్నారని, ఈ గంజాయిని వీరు సీలేరు దగ్గర డొంకరాయి వెళ్లి గంజాయిని తీసుకువచ్చి యువకులకు అమ్మేవారని పట్టుబడిన గంజాయి సుమారు 5.5 గ్రాములు ఉంటుందని గంజాయి విలువ ?132,500 విలువ ఉంటుందని పట్టుబడిన యువకులను రిమాండ్ కు తరలించడం జరిగిందని చుంచుపల్లి సిఐ తెలియజేశారు.

## నూతన ఫంక్షన్ హాలును ప్రారంభించిన



మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

పాపన్నపెట్ ప్రజా గొంతుక న్యూస్

నూతన ఫంక్షనల్ జై తుల్జా భవాని: ఓపెనింగ్

పాపన్నపేట మండలం నార్సింగి లో మెదక్ నియోజవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఓపెన్ చేయడం జరిగింది మెదక్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలని నూతన ఫంక్షన్ లో ఓపెన్ చేయడం చాలా సంతోషకరమైన వార్త అని ఇలాగే మరిన్ని కావాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండలం ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి ఎస్సై నరేష్ మరియు కాంగ్రెస్ నాయకులు విట్టల్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## 13 నా నల్గొండ భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో ఈనెల 13వ తారీకున నల్గొండలో జరగబోయే భారీ బహిరంగ సభ సందర్భంగా చలో నల్గొండ భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్ రిలీజ్ చేసిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరిగి నుండి 20 బస్సులు 100 కార్లలో బహిరంగ సభకు భారీ ఎత్తున వెళ్లి సభను విజయవంతం చేస్తామని వారు తెలియజేయడం జరిగింది వారితో పాటు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు పరిగి సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి సురేందర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ కౌన్సిలర్ ఆలీ నాగేశ్వర్ జాక్ రవి కుమార్ స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## కోరుట్లలో రాజ శ్యామల సమేత చండీ హోమం



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ త్రిశక్తి మాత దేవాలయంలో ఆదివారం రోజున రాజశ్యామల నవరాత్రి ఉత్సవ సందర్భంగా ఆలయంలో సామూహిక రాజశ్యామల సమేత చండీ హోమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ హోమ కార్యక్రమంలో 50 మంది జంటలు పాల్గొన్నారు హోమం అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి ఆడువాల ప్రభాకర్, సభ్యులు విజయ్, కార్తీక్, ఆలయ అర్చకులు పాలెపు శివ, రోహిత్ పాండే మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎంపీటీసీ బక్కులు వాటర్ ప్లాంట్ నుప్రజా గొంతుక ఫిబ్రవరి 11 దేవరకొండ జిల్లా నల్గొండ ప్రారంభించిన పిసిసి సభ్యులు పి ఏ సి ఎస్ చైర్మెన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లాలు, వస్రం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క

ప్రజా గొంతుక న్యూస్/
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/

ఐటిడిఎ ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి అంకిత్ ఐఏఎస్. తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో ఏజెన్సీ అకులవారీ ఘనపురం లోని గిరిజన భవన్ లో ఐటీడీఏ ఏటూరునాగారం అధ్వర్యంలో జరుగుతున్న 6వ తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ పోటీలకు ముఖ్య అతిథిగా అంకిత్ ఐఏఎస్ పాల్గొనిని దీపారాధన చేసి ప్రారంభించడం జరిగింది. గిరిజన విద్యార్థులు చదువు తో పాటు అన్ని రంగాల్లో ముందు వుండాలి అని గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం ఐటీడీఏ ఏటూరునాగారం తరుపున అన్నిరకాల సహకారం వుంటుంది అని తెలిపారు.. అలాగే కరాటే పోటీలకు వస్తున్నా 600 మంది విద్యార్థినీ విద్యార్థులకు 40 మంది





కోచ్ లకు భోజన సదుపాయంతో పాటు వసతి ఏర్పాట్లను కావాల్సిన భాహుమతుల ను కూడా ఐటీడీఏ ఏటూరునాగారం తరుపున అంకిత్ ఐఏఎస్ ఏర్పాట్లు చేయడం జరిగింది.

## వికసిత భారత్ రూపకల్పనే

# లక్ష్యంగా మనమంతా పని చేయాలి.......

కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ
అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల ఫలాలు అందేలా చర్యలు
ప్రజల వద్దకే కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

ప్రజా గొంతుక పెద్దపల్లి :

మన దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందని, వాటిని వినియోగించుకుంటూ వికసిత భారత్ రూపకల్పనే లక్ష్యంగా మనమంతా పని చేయాలని కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ అన్నారు. ఆదివారం పెద్దపల్లిలోని జ్యోతినగర్ లో నిర్వహించిన వికసిత్ భారత్ యాత్రలో కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని అన్నారు.

ప్రజల వద్దకు పాలన అందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను వివరించి వాటి ఫలాలు అందించేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్రను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు.ప్రధాన మంత్రి స్వానిధి,ముద్రా రుణాలు, ఉజ్వల్ యోజన,ఆయూష్మాన్ భారత్ మొదలగు పథకాలను సంపూర్ణంగా వినియోగించు కోవాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందుకుని అభివృద్ధి చెంది విజయం సాధించిన లబ్ధిదారులు వారి సక్సెస్ స్టోరీలను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇతరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

దేశంలోని ప్రతి పౌరుడు తమ ఆధార్ కార్డు వివరాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని,ఆధార్ కార్డు వివరాలు సరిగ్గా ఉంటేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ది చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ది చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. పీఎం స్వానిధి పథకం కింద వీధి వ్యాపారులకు, చిన్న వ్యాపారులకు చిన్న మొత్తంలో వడ్డీ లేని రుణాలు, ముద్ర పథకం కింద సెక్యూరిటీ లేకుండా లక్ష నుంచి పది లక్షల వరకు రుణాలు అందిస్తున్నామని, ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్ లేని వారికి స్టౌ,రెగ్యులేటర్,సిలిండర్ ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.

మన రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలు,కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించేందుకు చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రను మన జిల్లాలో 266 గ్రామాలలో నిర్వహించామని తెలిపారు.

అంతకు ముందు కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు జ్యోతి నగర్ లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్,ఆయూష్మాన్ భారత్ మెడికల్ క్యాంపు,ఉజ్వల్ సెంటర్ ను పరిశీలించి,అక్కడి మహిళలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను







వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,మేనేజర్ శివప్రసాద్,రెవెన్యూ డివిజన్ అధికారి మధు మోహన్,లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్,తహసిల్దార్ శ్రీనివాస్,వార్డ్ కౌన్సిలర్ పాగాల సోని,సంబంధిత అధికారులు,మెప్మాసిబ్బంది,మహిళలు,ఆశవర్కర్లు,మెడికల్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో పల్లి రైతుల ఆగ్రహం

- భారీ స్థాయిలో మార్కెట్ కు చేరిన పల్లీ
- కొనుగోలు చేయడంలోనూ ఆలస్యం చేయడం పట్ల రైతుల ఆగ్రహం
- మార్కెట్ కమిటీ కార్యాలయం ధ్వంసం, రోడ్డుపై బైఠాయించి ధర్నా పరిస్థితి ఉద్రిక్తత

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

అచ్చంపేట పట్టణంలో పల్లి రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు తాము కష్టపడి పండించిన పంటను మార్కెట్ కు తీసుకువస్తే తరుగు తేమ పేరుతో, తక్కువ ధరకు కొనుగోలు చేయడానికి దళారులు తెరవెనుక కుట్రలు చేస్తున్నారని నిరసిస్తూ ఆదివారం పల్లీ రైతులు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడంతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణను కూడా మహిళ రైతులు దాడికి తెగబడ్డారు. అంతటితో ఆగకుండా వేరుశనగ బొడ్డెలపై పడేసి పల్లిలను చైర్మెన్ పై వేసి ఆగ్రహించారు.దీంతో



ఒక్కసారిగా పరిస్థితి అదుపుతప్పి తీవ్ర గందరగోళం ఏర్పడింది విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి రైతులను నిలువరించే ప్రయత్నం చేశారు. అయినా ఆగ్రహంతో ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. కష్టపడి పండించిన పంటను కొనేందుకు మార్కెట్ కమిటీ అనేక కొర్రీలు పెడుతుందని మండిపడ్డారు. ఆదివారం రోజు ఉదయం 10 గంటల



వరకు మొత్తం 709 మంది రైతులు 32875 బస్తాల పల్లి మార్కెట్ కు తీసుకు వచ్చినట్లు అధికారులు తెలిపారు.పల్లి రేటును భారీగా తగ్గించినట్లు రైతులు తెలిపారు. 4816 రూపాయల నుంచి అత్యధిక ధర 7060 పలికినట్లు తెలిపారు. రైతుల ధర్నాతో ఆదివారం నాటి టెండర్ రద్దు చేసి రీ టెండర్ నిర్వహిస్తామని తెలిపారు.

## పరిగి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సిఐ ఎస్ఐ



పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి
పరిగి సిఐ శ్రీనివాస్లిపరిగి ఎస్ఐ సంతోష్ కుమార్

**ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)**

పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి నివాసంలో పరిగి నూతన సిఐ శ్రీనివాస్ పరిగి నూతన ఎస్సై సంతోష్ కుమార్ పరిగిలో చార్జ్ తీసుకున్న సందర్భంగా ముందుగా పరిగి శాసనసభ్యుడు టి రామ్మోహన్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పరిగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమన్న గారి పరశురాం రెడ్డి సిఐ ఎస్ఐ లను శాలువతో సత్కరించడం జరిగింది. వారికి ఘన స్వాగతం పలికారు వారితో పాటు ఈ కార్యక్రమంలో పరిగి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర బడ్జెట్ లో..
## వికలాంగులకు, మొండి చెయ్యి



వికలాంగులను ప్రభుత్వం గుర్తించాలి.
కోహెడ/సిద్దిపేట ఫిబ్రవరి.11 (ప్రజా గొంతుక) :-

కొత్త ప్రభుత్వాలు ఏర్పడి నప్పుడల్లా వికలాంగుల బ్రతులలో మార్పులు వస్తాయని ఆశించారు. కానీ, రాష్ట్ర బడ్జెట్ లో.. వికలాంగులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో, వారి ఆశలన్నీ నీరు గారి పోయాయి. వికలాంగత్వం మాకు ఉండొచ్చు కానీ, మా ఓట్లకు ఉండదనే విషయాన్ని మమ్మల్ని గుర్తించి, మాపై ప్రత్యేక దృష్టి పెడితేనే గానీ మా బ్రతుకులు మారవనీ సిద్దిపేట జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దండు శంకర్, జిల్లా అధ్యక్షులు చిట్యాల సంపత్ "ప్రకటన" ద్వారా తెలిపారు. ఓటు వేసేంత వరకు చూపుతున్న శ్రద్ధ తర్వాత ఉండటం లేదనీ, వికలాంగులకు ఇచ్చే అసరా ఫించన్ వరకే పరిమితం చేస్తున్నారు. వికలాంగులు అంతర్మధనంతో, చాలా సమస్యలతో బాధపడుతున్నా.. ప్రభుత్వాలు ఏ మాత్రం గుర్తించలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులలో కూడా పెద్ద పెద్ద చదువులు చదువుకొని, ఉద్యోగాలు రాక, కొన్ని సంవత్సరాలుగా బ్యాక్ లాగ్ పోస్టులు వేయక పోవడం వల్ల నిరుద్యోగులుగా మరియు, కనీస జీవన ఆధారం లేని నిరక్షరాస్యులై వారి బ్రతుకును, కుటుంబాలను వెళ్ళదీయడం కష్టతరమౌతుంది. కనీసం కుటుంబ పోషణ నిమిత్తం స్వయం ఉపాధి కల్పనా గురించి, శిక్షణ ఇచ్చి ఋణ సదుపాయం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇలాంటి సందర్భంలో అసెంబ్లీ సమావేశాల్లో ఒక పదం కూడా వికలాంగుల సంక్షేమం గురించి అలోచించి మాట్లాడేవారు లేక, బడ్జెట్లో ప్రాధాన్యత కల్పించక పోవడం చాలా బాధాకరమని, ఇలాంటి తంతు కొనసాగుతూనే వస్తుందనీ అన్నారు. వికలాంగుల సంక్షేమంపై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని వికలాంగులు డిమాండ్ చేశారు.

## 13 నా నల్గొండ భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)**

పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో ఈనెల 13వ తారీకున నల్గొండలో జరగబోయే భారీ బహిరంగ సభ సందర్భంగా చలో నల్గొండ భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్ రిలీజ్ చేసిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరిగి నుండి 20 బస్సులు 100 కార్లలో బహిరంగ సభకు భారీ ఎత్తున వెళ్లి సభను విజయవంతం చేస్తామని వారు తెలియజేయడం జరిగింది వారితో పాటు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు పరిగి సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి సురేందర్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ కౌన్సిలర్ ఆలీ నాగేశ్వర్ జాక్ రవి కుమార్ స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పరిగి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సిఐ ఎస్ఐ

పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి
పరిగి సిఐ శ్రీనివాస్లిపరిగి ఎస్ఐ సంతోష్ కుమార్
ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి నివాసంలో పరిగి నూతన సిఐ శ్రీనివాస్ పరిగి నూతన ఎస్సై సంతోష్ కుమార్ పరిగిలో చార్జ్ తీసుకున్న సందర్భంగా ముందుగా పరిగి శాసనసభ్యుడు టి రామ్మోహన్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పరిగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమన్న గారి పరశురాం రెడ్డి సిఐ ఎస్ఐ లను శాలువతో సత్కరించడం జరిగింది. వారికి ఘన స్వాగతం పలికారు వారితో పాటు ఈ కార్యక్రమంలో పరిగి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గంజాయి నీ పట్టుకున్న పోలీసులు



ప్రజా గొంతుక న్యూస్ /ఫిబ్రవరి 11/ :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ల పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ పెద్ద కుమార్ మాట్లాడుతూ విద్యానగర్ లోని చింతలచెరువు కట్టమీద గల కట్ట మైసమ్మ గుడి దగ్గర కొందరు యువకులు గంజాయి తీసుకువచ్చి త్రాగుతున్నారని విశ్వసనీయ సమాచారంతో 2024 ఫిబ్రవరి 10 శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో చుంచుపల్లి ఎస్సై తన సిబ్బందితో వెళ్లి పట్టుకోవడం జరిగింది .పట్టుకున్న నిందితులు దొమ్మేటి మధు, గొల్లపల్లి మోహన్, షేక్ హుస్సేన్, ఇరగ దిండ్ల రాహుల్, బొంకురి రోహిత్ ,కోవెల పొడి సాయి భరత్ ,మరి కొంతమంది పరారీలో పరారీలో ఉన్నారని మీరు సుందర్ కుమార్, పాల శివ, శ్రీకాంత్ ,ఉదయ్, ప్రేమ్ కుమార్, చింటూ, అరవింద్, వంశీనాథ్ అని తెలియజేశారు. ముద్దాయిలు కొత్తగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన వారని వీరు గత సంవత్సరం నుండి గంజాయి తెచ్చుకుని చింతలచెరువు గట్టుపై కట్ట మైసమ్మ గుడి దగ్గర త్రాగటం త్రాగే వాళ్లకు చిన్నచిన్న పొట్లాలుగా చేసి అమ్మడం చేస్తున్నారని, ఈ గంజాయిని వీరు సీలేరు దగ్గర డొంకరాయి వెళ్లి గంజాయిని తీసుకువచ్చి యువకులకు అమ్మేవారని పట్టుబడిన గంజాయి సుమారు 5.5 గ్రాములు ఉంటుందని గంజాయి విలువ ?132,500 విలువ ఉంటుందని పట్టుబడిన యువకులను రిమాండ్ కు తరలించడం జరిగిందని చుంచుపల్లి సిఐ తెలియజేశారు.

## ఫిబ్రవరి 15 న సంతు శ్రీ సేవాలాల్ నాయక్ జయంతి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని లక్కారం కాంగ్రెస్ ఆఫీస్ లో ఫిబ్రవరి 15 న సంతు సీవాలాల్ నాయక్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అదికారికంగా సెలవు దినంగా ప్రకటించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డు రవాణా మరియు సినిమాటోగ్రఫి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మరియు జడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి జిల్లా సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్,ఉబ్బువెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపల్ టౌన్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు కలిసి పాలాభిషేకం చేయడం జరిగింది.

## తండ్రి జ్ఞాపకార్థం బోరు వేసిన పిల్లలు...



ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం గూడెం గ్రామంలో కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరన్న దేవాలయాన్ని కురుమ కులస్తులు నూతనంగా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఒగ్గు కళాకారుడు, కీ,,శే,, వీరముష్టి సంపత్ జ్ఞాపకార్థం తన కుమారుడు నాని, కూతురు స్వీటీ నూతనంగా నిర్మిస్తున్న గుడి ఆవరణలో బోరు వేపించుటకు ముందుకు వచ్చారు. ఆదివారం గుడి ఆవరణలో బోరు నిర్మాణ పనులకు కురుమ కుల పెద్దలు వీరముష్టి రాజకొమురయ్య శంకు స్థాపన చేసి పనులు ప్రారంభించారు. గుడికి వచ్చే భక్తులకు గుడి ఆవరణలో నీటి సమస్య ఉండకూడదనే సంకల్పంతో ప్రచార మాద్యమాలలో కులస్తులు పంచుకున్నారు. సందేశానికి సానుకూలంగా స్పందించి బోర్ వేయుటకు ముందుకు వచ్చిన నిర్మాణ దాతలకి గూడెం గ్రామ కురుమ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. వారి కుటుంబానికి బీరయ్య దేవుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్లస్వామి, వీరముష్టి బీరయ్య, కొమురయ్య తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15 సెలవుదినంగా ప్రకటించాలి



టి టి ఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు రాములు నాయక్

ఇల్లందు/భద్రాద్రి కొత్తగూడెం/ప్రజా గొంతుక న్యూస్:

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15 నాడు సెలవు దినంగా ప్రకటించాలని టి టి ఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు రాములు నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ను మెమోరాండం అందించారు బంజారా ల ఆరాధ్య దేవుడు బంజారా జాతి దిశా నిర్దేశకులు శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణలో అతిపెద్ద ఏజెన్సీ జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయులకు ఓడి సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాధికారి మరియు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గన్యా కు వినతి పత్రాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముఖ్యం మోహన్ రాథోడ్ మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ మరియు జిల్లా సహాధ్యక్షులు భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న దాదాపు 12 మంది ఎస్ఐ లు బదిలీ...

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి జిల్లాలోని రాబోయే పార్లమెంట్ గ్రామపంచాయతీ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నారు రామగుండం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న దాదాపు 12 మంది ఎస్ఐ లను బదిలీ చేస్తున్నట్లు ఐజి తరుణ్ జోషి చేశారు బదిలీ అయిన వారిలో జె లక్ష్మణరావు కాలేశ్వరం నుండి పెద్దపల్లికి ఏ మహేందర్ యాదవ్ పెద్దపల్లి నుండి ములుగు కు జి అశోక్ రెడ్డి సుల్తానాబాద్ నుండి పొత్కపల్లి కి ఎన్ శ్రీధర్ పొత్కపల్లి నుండి జూలపల్లికి ఏ వెంకటకృష్ణ జూలపల్లి నుండి రామగుండంకు ఓంకార్ యాదవ్ ములుగు నుండి కాల్వ శ్రీరాంపూర్ టి శ్రీనివాస్ కాల్వ శ్రీరాంపూర్ నుండి రామగుండం కు రాజశేఖర్ రామగుండం నుండి మందమర్రి. ఏ రాజేందర్ తాండూర్ నుండి రామగుండం కు జి సురేష్ కొత్తపల్లి నుండి రామగుండంకు బి రాములు కమాన్పూర్ నుండి భీమారం కు. జి రాజవర్ధన్ భీమవరం నుండి రామగుండం కు బదిలీ అయినట్టు ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

-కష్టపడ్డవారికి పార్టీ లో సమూచిత స్థానం ఉంటుంది

-కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

పెద్దవంగర ఫిబ్రవరి 11(ప్రజా గొంతుక )

ఎద్దవంగర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల ముఖ్యనాయకుల సమా వేశం నిర్వహించి రాబోయే ఎన్నికలపై నాయకులకు దిశనిర్ధేశం చేసిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి,కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాం అన్నారు,ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు యుద్దానికి సిద్ధంగా ఉండాలి పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలి అన్నారు పెద్దవంగర మండలంలో సుమారు ఐదు వేల మెజారిటీ అందించారు,అదే ఉతేజంతో ముందుకు వెళ్ళాలి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందేలా చూడాలి,ప్రభుత్వ పని తీరును ప్రజలకు వివరించాలి,పాలకుర్తి నియోజకవర్గం దశబ్దకాలం నుండి అభివృద్ధికి నోచుకోలేదు,నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తాం,అధికారంలోకి కష్టపడి వచ్చాం ఇష్టంగా పని చెయ్యండి అని అన్నారు,నా నియోజకవర్గంలో భూకబ్జా అనే మాట వినపడకూడదు,అలా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు,కచ్చితంగా తగిన చర్యలు ఉంటాయి,ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా నాయకులు వ్యవహరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్,సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి,బోబ్బాల రమణా రెడ్డి,మాజీ ఎంపీపీ వెంకన్న,ఉపాధ్యక్షుడు రంగు మురళి,శ్యాం,సీతారాం



నాయక్,కరుణాకర్,వేణు, సతీష్,సైదులు,యూత్ అధ్యక్షులు బిసు హరికృష్ణ,పార్టీ ముఖ్యనాయకులు,వివిధ అనుబంధ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు సర్వం సిద్ధం, రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు: దనసరి అనసూయ సీతక్క

ప్రజాగొంతుక న్యూస్/ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు : శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలను జిల్లా అధికారులతో కలిసి తల్లులను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.

అనంతరం మాట్లాడుతూ మేడారం జాతర కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం అని భక్తులు పెద్ద ఎత్తున తరలి వెచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అధికారులు అన్ని విధాలుగా సిద్దంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తుంది అని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది ఈ నెల 23 న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు అదే విధంగా గవర్నర్ తో పాటు రాష్ట్రపతి గారు వచ్చే అవకాశం ఉందనిభక్తులు తల్లులను దర్శించుకోవడానికి క్యు లైన్లు సంఖ్యను పెంచడం జరిగిందని

మంత్రి సీతక్క అన్నారు.తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం జరిగిందని ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు సమ్మక్క, సారలమ్మ జాతర జరగనుంది. అయితే ఇప్పటికే భక్తులు పెద్దఎత్తున అమ్మ వార్లను దర్శించుకుంటున్నారు. తెలంగాణ కుంభమేళా%ా%మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చెయ్యడం జరిగిందని ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు సమ్మక్క, సారలమ్మ జాతర జరగనుంది. ఇప్పటికే భక్తులు పెద్దఎత్తున అమ్మవార్లను



దర్శించుకుంటున్నారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న జాతర కోసం అభివృద్ధి పనులను వేగవంతం చేశారు అధికారులు జంపన్నవాగు పై స్నాన ఘట్టాలు, క్యూ లైన్లు, తాగునీరు, రోడ్లు, బస్టాండ్ అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందని మంత్రి సీతక్క అన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వర్యులు: దనసరి అనసూయ సీతక్క.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు : ఏటూరునాగారం మండలం లోని బూటారం ఎలిషెట్టిపల్లి గ్రామాల మధ్య వాగు పై 4 కోట్ల 5 లక్షల రూపాయల నిధులతో హై లెవల్ వంతెన (బ్రిడ్జి) నిర్మాణానికి పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరదల వల్ల జంపన్నవాగు పొంగడంతో ఎలిషెట్టిపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణం సరిగా లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 4 కోట్ల 5 లక్షల రూపాయలతో నిధులు కేటాయించి బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసినట్టుగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఎ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్ లోకల్ బాడిస్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధిలు, తదితరులు పాల్గొన్నారు.



### వృద్ధాశ్రమ భవనం శంకుస్థాపన చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు: డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు : వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామములో 90 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న వృద్ధాశ్రమ భవనం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఎఎస్, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థల) శ్రీజ ఐఎఎస్, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

### సోషల్ మీడియా అధ్యక్షుడు ప్రవీణ్ ను పరామర్శించిన ఎర్రబెల్లి

పెద్దవంగర ఫిబ్రవరి 11(ప్రజా గొంతుక )



పెద్దవంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు పోతిగంటి ప్రవీణ్ అనారోగ్యంతో తొర్రూర్ లో చికిత్స పొందుతున్న ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి ప్రవీణ్ ను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నీకు, మీ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు సోమనరసింహ రెడ్డి మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.